సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 90 | వెల : 4 | శనివారం 15 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## తెలంగాణలో రేషన్ కార్డులకు
# కొత్త రంగులట..?

/హైదరాబాద్: మార్చి14: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఉగాది నుం డి రేషన్ కార్డులకు కొత్త రంగులు రూపు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో ఈ మార్పులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పౌర సరఫరాల శాఖ ఇప్ప టికే పలు డిజైన్లను సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. దారిద్య రేఖకు పై న (ఏపిఎల్) కుటుంబాలకు గులాబీ బదులుగా ఆకు పచ్చకార్డులు ( అవసరమైతే మూడు) మంజూ రు చేయనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీఎల్ కుటుంబాలకు గులాబీ రంగు రే షన్ కార్డులు ఉన్నప్పటికీ త్వరలో వీటిని హరిత (గ్రీన్) రంగులోకి మార్చే అవకాశం ఉంది.దారిద్య రేఖ కు దిగువన (బీపీఎల్ ) కుటుంబాలకు మూడు రంగుల (త్రివర్ణ) కా ర్డులను ఇచ్చే యోచనలో ప్రభు త్వం ఉందని విశ్వ సనీయ వర్గాల కథనం. ఇది నూతన విధానంలో భాగంగా ఉండే అవకాశం ఉందని ఒక విదమైన సంకేతాలు వెలువ డుతున్నాయి. అసెంబ్లీలో చర్చ త్వరలో అధికారిక ప్రకటన రేషన్ కార్డుల్లో మార్పులపై అసెంబ్లీ స మావేశాల్లో సభ్యులు చర్చించారు. త్వరలో ప్రభు త్వం దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. పౌరసరఫరాల శాఖ స మగ్ర ప్రణాళిక ఈ కొత్త మార్పుల కో సం పౌరసరఫరాల శాఖ ఇప్పటికే పలు డిజైన్లను రూపొందించింది. వీటిని పరీక్షించిన అనం తరం అమ లుకు ప్రభుత్వం ఆమోదం తెలుపనుంది. **రెండు రకాలుగా ఉంటాయి: మంత్రి ఉత్తమ్ రెడ్డి...** రేషన్

వివరాలు 2లో

## బిజెపి బలపడడంతో
# డిఎంకు కుట్రలు

- డీలిమిటేషన్ ఆందోళన అందులో భాగమే
- మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్

/న్యూఢిల్లీ,మార్చి14: దక్షిణాది పేరుతో కొందరు ర ఆజకీయం చేస్తున్నారని బిజెపి ఎంపి లక్ష్మణ్ మండిపడ్డారు. డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలకు తెరతీసారని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరు తో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలా ంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ పక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్



సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. డీలి మిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందు కని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు

**- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు**



/హైదరాబాద్: మార్చి14: తెలంగాణ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకు రాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభి వృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థా యికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష స... కూడా

వివరాలు 2లో



# దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

**- సంభాల్‌లో 46 ఏళ్ల తరవాడ సంబరాలు**

లక్నో,మార్చి14: దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగుళకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా..

వివరాలు 2లో

# గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

వివరాలు 2లో



## చట్టసభలంటే విలువ లేని
# బిఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

/హైదరాబాద్: మార్చి14: చట్టసభల్లో ప్రజాస్వా మ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతు న్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు.

వివరాలు 2లో

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య



/హైదరాబాద్: మార్చి14: గచ్చిబౌలి లోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినం దన హొటల్లో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి

వివరాలు 2లో

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



/హైదరాబాద్: మార్చి14: తెలంగా ణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచి ర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని

వివరాలు 2లో

## తెలంగాణ ప్రజాప్రతినిధులను
# అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

తిరుమల,మార్చి14: తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన



అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com news9.india News9India_ news9telugudaily

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగా ణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

/హైదరాబాద్: మార్చి14: తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజర య్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

# దళితులను తక్కువచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ : ఎంపీ చామల

/హైదరాబాద్: మార్చి14: బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అది అందరికి తెలుసునని కాంగ్రెస్ ఎంపీ చామల స్పందించారు. గతంలో బీఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చేపల వలకు చిక్కిన కొండచిలువ

హైదరాబాద్: మార్చి14: పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసుకున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు. ఈ క్రమంలో జాలర్ల వలలో కొండచిలువ పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

# బాలకృష్ణ ఇంటి ముందు కారు బీభత్సం

/హైదరాబాద్: మార్చి14: జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. నటుడు బాలకృష్ణ ఇంటి ముందున్న ఫుట్‌పాత్‌పైకి కారు దూసుకుపోయింది. శుక్రవారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకుంది. అతి వేగంతో దూసుకువెళ్లిన కారు బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారు

## తెలంగాణలో రేషన్ కార్డులకు

# కొత్త రంగులట..?

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచ నప్రా యం గా తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి బీపీఎల్ కార్డులు, ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ట్రైకలర్‌లో బీపీఎల్ కార్డులను, గ్రీన్ కలర్‌లో ఏపీఎల్ కార్డులను పంపిణీ చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గురువారమిక్కడ అసెంబ్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లా డా రు. "రాష్ట్రంలో 2.8 కోట్ల మంది రేషన్‌కార్డుల లబ్ధిదారులుగా ఇప్ప టికే ఉన్నారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుంది. కార్డుల తయారీ సంస్థ ఎంపిక కోసం టెండర్లు పిలిచాం. ఆ ప్రక్రి య నెలాఖరులోగా అయిపోతుంది. కొత్త రేషన్‌కార్డుల జారీ ఏప్రిల్‌లో ఉండొచ్చు. కొత్తవారితో పాటు ఇప్పటికే కార్డులున్న వారికి స్మార్ట్‌కార్డులు జారీచేస్తున్నాం. గతంలో పింక్‌కార్డులు ఉన్నవారికి గ్రీన్‌కార్డు లు, తెల్లకార్డు ఉన్నవారికి ట్రైకలర్ కార్డులు వస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారాస ప్రభు త్వం ఖర్చుచేసిన రూ.లక్ష కోట్లు రాష్ట్రానికి నష్టం వాటిల్లింది. మూ డు బ్యారేజీల వాడకం విషయంలో గత ప్రభుత్వంలా వ్యవహరిస్తే 44 గ్రామాలు, భద్రాచలం పట్టణం కొట్టుకుపోతాయి" అని మంత్రి పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చివరి 50 మీటర్లు ప్రమా దకరమని ఉత్తమ్ అన్నారు. అందుకే అక్కడ రోబోలను వాడుతు న్నామని, దీనికి రాతపూర్వక అనుమతి ఇచ్చామని చెప్పారు. ప్రమాదం జరగకపోతే సొరంగం పనులు రెండేళ్లలో పూర్తయ్యే వన్నా రు. తాను ఇప్పటికే ఏడుసార్లు గెలిచానని, మంత్రిగా ఉన్నానని, మ రే ఆశలు లేవంటూ విలేకరులడిన ప్రశ్నకు ఉత్తమ్ బదులిచ్చారు. భాజపా ఎమ్మెల్యే రామారావు పటేల్ స్పందిస్తూ మీరు ముఖ్యమంత్రి కావాలిగా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుం టామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిం చారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరా లను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డిది దుష్టపాలన

• ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా..?: సబితా ఇంద్రారెడ్డి విమర్శలు



రంగారెడ్డి,మార్చి14: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుదేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు

# దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్సులు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

• జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

/కామారెడ్డి,మార్చి14: బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

# విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి,మార్చి14: ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ

# మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్' ఔదార్యం

**రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : హమీద్ షేక్**



మిర్యాలగూడ 14 మార్చి, ( న్యూస్ : 9 )
నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం ప్రశంసనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు.సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయవ ంఅందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు.విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో,సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలక మండలి తరపున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని,ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు,ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. రంజాన్ కిట్ల పంపిణీ అనంతరం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమేష్,మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ బాబీ, రంగా లింగయ్య,కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ లకు హార్థిక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జానీపాషా, షబ్బీర్,సాజిద్, ఫిరోజ్,జున్ను, తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ లో 40 లక్షలతో కబ్రస్థాన్ అభివృద్ధి.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల కబ్రస్థాన్ అభివృద్ధికి 40 లక్షలు కేటాయించి పనులు చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మునిసిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కబ్రస్థాన్ స్థల ప్రాంగణాన్ని జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం 5 లక్షల నిధులతో వినుకొండ పురపాలక సంఘం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కబ్రస్థాన్ మరింత అభివృద్ధి చెందాల్సి ఉందని నిర్మాణ వ్యయంలో సగం ఆర్థిక సాయం శివశక్తి ఫౌండేషన్ అందజేయడం



జరుగుతుందని ప్రక టించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి చిన్నపాటి గాయం రెండు రోజులు రెస్ట్

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తలకి చిన్న పార్టీ గాయం అయ్యింది. ఆయన గత గురువారం సాయంత్రం నరసరావుపేట లోని ఆయన స్వగృహంలో క్రాఫ్ చేయించుకుని స్నానానికి వెళ్లే క్రమంలో జారిపడి తలకు చిన్నపాటి గాయం అయింది. స్థానిక మహాత్మా గాంధీ



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గాయానికి ఎనిమిది కుట్లు వేసినట్లు తెలిసింది. నరసరావుపేట కావున డాక్టర్ల సూచన మేరకు ఆయన రెండు రోజులు పాటు ప్రజలకు వైయస్ఆర్సీపీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు అందుబాటులో ఉండరు. అయితే ఎటువంటి ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నేటి నుంచి ఒంటి పూట బడులు: డీఈవో చంద్రకళ

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-పల్నాడు
జిల్లాలో నేటి నుంచి ఒంటిపూట బడులను అమలు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో ఉదయం 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు జరుగుతాయన్నారు.10వ తరగతి



పరీక్షలు ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో ఉదయం జరిగే పాఠశాలల్లో పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1:15 నుంచి 5 గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారుజిల్లా విద్యాశాఖ అధికారిణి . కచ్చితంగా ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట బడులు అమలు చేయాలన్నారు.

# ప్రతి గ్రామ పంచాయతీలో నేడు స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణాంధ్ర డే: కారంపూడి మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కుతెలియజేయునది ఏమనగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఈ ఓ పి ఆర్ డి కారంపూడి ఆదేశాల మేరకు రేపు ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర -స్వర్ణాంధ్ర డే జరుపుతున్నందున, ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహణ, మరియు ర్యాలీలు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయటం, దానిని ప్రాసెస్ చేసి సంపద సృష్టించటం వంటి కార్యక్రమాలను చేపట్టటం, ఇంజనీరింగ్



అసిస్టెంట్లు ఇటీవల గ్రామాలలో మరుగుదొడ్ల కోసం అర్జీలు పెట్టుకున్న వారికి, అప్లికేషన్లు పెట్టుకున్న ప్రతి గ్రామంలో రేపుకనీసం 10 మరుగుదొడ్లకు మార్కింగ్ ఇవ్వాలని, ఈ ఫోటోలు అన్నీ కూడా ససా యాప్ లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అప్లోడ్ చేసి, ప్రజా ప్రతినిధులను ప్రజలను భాగస్వామ్యం చేయవలసిందిగా కోరుతూ స్వచ్ఛ ఆంధ్ర డే ని విజయవంతం చేయవలసిందిగా ఆదేశించడం అయినది. ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు, మన మండల వాట్సప్ గ్రూపులో ప్రతి గ్రామం నుండి రెండు ఫోటోలు పంపవలసినదిగా తెలియజేయడమైనది. శుక్రవారం విలేకరులకి కారంపూడి మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు తెలియజేశారు.

# అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వం: గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోంది.ఇంటిని సమర్ధవంతంగా నడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు, పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారు.మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించారు. 2025 - 26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళల బడ్జెట్ అని చెప్పుకోవచ్చు. మహిళల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలోని మహిళల సాధికారతకు బాటలు వేస్తుంది. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్ లో వారికీ అన్యాయం చేశారు. కేటాయింపు నిధులన్నీ కమిషన్ల కోసమే తప్పించి మహిళా సంక్షేమానికి ఉపయోగపడింది ఆవగింజంత అయినా లేదు. మహిళలను దగా చేసిన జగన్ రెడ్డితల్లీ, చెల్లిని గెంటేసిన వాడికి మహిళలను అక్క, చెల్లి అనే అర్హతెక్కడిది. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడు. సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పాడుబెట్టాడు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు.అంగన్వాడీల జీతాలు చంద్రన్న



రూ.6,300 పెంచగా, జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారు. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ ప్రధాన కారణం. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని రూ.5 లక్షల వరకు అమలు చేస్తే, రూ.10 లక్షలకు పెంచుతానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కుదించాడు. ఆ రూ.3 లక్షలకు వడ్డీ కూడా కేంద్రమే భరించింది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చింది సున్నా. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత ఉందా..?
అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్నబుడ్డిలో రూ.70వేలు గుంజుకున్నాడు. మహిళల్ని పారిశ్రామికంగా ప్రోత్సహించే పారిశ్రామిక రాయితీలు ఎగ్గొట్టారు. ఆడ బిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్లి కానుక రద్దు చేశారు. బాలికల చదువుల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తెచ్చిన బడికొస్తా సైకిళ్ల పంపిణీ రద్దు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి మహిళనూ సురక్షితంగా ఇంటికి చేర్చే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ని దూరం చేసాడు..? గిరిజన ప్రాంతాల్లోని మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు నిలిపేశారు. గిరిజన గర్భిణీల వసతి గృహాలను నిర్వీర్యం చేసాడు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు నాశనం చేశారు. దిశ పేరుతో డ్రామా తప్ప జగన్ పాలనలో ఆడ బిడ్డకు రక్షణగా నిలిచే రక్షణ వ్యవస్థ ఎక్కడుంది..? తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్రంలోని మహిళల్ని అక్క చెల్లి అనే అర్హతెక్కడిది..?
వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జగన్ హయాంలో గడిచిన ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3 లక్షలు కాగా చంద్రబాబు గారి ప్రభుత్వం దాన్ని రూ. 5 లక్షలకు పెంచింది. ఇందుకోసం 2024-25 బడ్జెట్ లోనే సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించారు. అర్బన్ లో అమలుకు రూ.300 కోట్లు, రూరల్ ప్రాంతాల్లో అమలుకు రూ. 950 కోట్లు ప్రతిపాదించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రాలోని ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఒక్కో సభ్యురాలికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ వడ్డీ రాయితీ రుణాలను ప్రభుత్వం త్వరలో రూ. 10 లక్షలకు పెంచనుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, చేనేత కూటమి ప్రభుత్వం పెట్టుబడి రాయితీని 35% నుంచి 45% కు పెంచింది. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది. అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించింది.

# సత్తెనపల్లి రోడ్ల రూపురేఖలు మారుస్తున్న: శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- సత్తెనపల్లి పట్టణం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ, అందులో భాగంగా సత్తెనపల్లి నుండి అచ్చంపేట వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉన్న రోడ్లను మరమ్మత్తు చేయటమే కాకుండా, రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయించి, రంగులను దిద్దిస్తున్న



శాసనసభ్యులకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో సత్తెనపల్లి మరింత అభివృద్ధి చెందాలని వారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల ప్రజల కు సేవ చేసే నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ స్థానిక ప్రజల కొనియాడారు.

# నేడు వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి ప్రజాదర్బార్

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-మాచర్ల నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శనివారం ఉదయం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం టిడిపి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను వినతుల



రూపంలో నేరుగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారు. కావున ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రజలు సమర్పించే అర్జీలో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగారాసిఅందజేయాలనిసూచించారు.

# మర్కస్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న :ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-వినుకొండ పట్టణంలో ఉన్న మర్కస్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. ఈ పవిత్ర మాసంలో పేదలకు, అవసరమైన వారికి సహాయం చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు ,నాయుకులు, మత పెద్దలు, పెద్ద సంఖ్యలో



# శ్రీ వాహిని లో యఫ్ఐఎస్టి-2025 స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ సాంస్కృతిక వేడుకలలో సందడి చేసిన

**ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)
తిరువూరు నియోజకవర్గంలోని శ్రీ వాహిని కళాశాలలో ఫీస్టా 2024 స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ మరియు సాంస్కృతిక వేడుకలలో తిరువూరు ఎమ్మెల్యే శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అలాగే విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడలు కూడా ఎవరైతే ప్రాధాన్యత ఇచ్చి చదువుపై శ్రద్ధ చూపిస్తారోవాళ్ళు జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధిస్తారు అని అలాగే జీవితంలో ప్రేరణ కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వివిధ క్రీడలలో గెలుపొందునటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే కొలికపూడి చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ పసుమర్తి వెంకటేశ్వరరావు,ప్రిన్సిపాల్ డాక్టర్








రంగా నాగేంద్రబాబు,సెక్రటరీ శ్రీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం,కూడా ఎవరైతే కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమాన్ని ప్రాధాన్యత ఇచ్చి చదువుపై శ్రద్ధ కరస్పాండెంట్ శ్రీ పోట్రు నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీ ముత్యాల కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పోలిశెట్టి లీలా గోపాలకృష్ణమూర్తి,డిప్లమో ప్రిన్సిపాల్ వై కృష్ణ,డీన్,వివిధ విభాగాధిపతులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బండాప్ప భవన్ లో 1992/93 టెన్త్ బ్యాచ్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు







**మద్నూర్: మార్చి 14,:**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో ఇంద్రనగర్ కాలని లో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగం నాగప్ప, విశ్వనాథ్, గడం వార్ మల్లిఖార్జున్, శివ శంకర్,రాజు,మాధవ్, సతెల్లి వార్ సాయిలు,బలు, దాస్, పద్మా వార్ రాజు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లశ్రీలతరెడ్డి



**హుజుర్నగర్‌బీమార్చి 14, :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి హెూలీ సంబరాలలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి.అనంతరం హెూలీ పండుగ రంగురంగుల కొత్త ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నింపాలని, స్వీట్స్ పంపిణి చేశారు.
ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హెూలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకుంటున్న అని అన్నారు. మన సం స్కృతి – సంప్రదాయాలను సమున్నతంగా నిలబెడుతున్న పండుగ హెూలీ అన్నారు. ఈ పం డుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిదంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు కొనతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మానక దేవర వద్ద,,చేతి పంపు మరమ్మత్తులు చేయరా,?
## ప్రజల బుక్కెడి నీళ్ల దాహం తీర్చారా

**ప్రయాణికుల కు వేసవి కాలం నీళ్ల గోస తీర్చారా.?తప్పవా మంచినీటి కష్టాలు**



**బెజ్జూర్ :మార్చి 14**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని మారుమూల, దట్టమైన అటవీ ప్రాంతంలో మానక దేవర వద్ద బోర్ చెడిపోయి దాదాపు నెలలు గడిచిన, బోర్ చెడిపోయిందని తెలిసి కూడా చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. కనీసం ప్రజలకు దాహం తీర్చే నాయకులు కరువైయ్యారు. గత నెలల నుండి బోర్ రిపేర్ చేయండి అని ప్రజలు గగ్గోలు పెట్టిన పట్టించుకొనే నాధుడే లేడు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు దాహం తీర్చని స్థితిలో ఉన్నారు. రిపేర్ చేసినట్లయితే బెజ్జూర్ పెంచికల్ పేట్ మండలవాసులకు బుక్కెడి నీళ్లు దాహం తీర్చినవారవుతారని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ దారి గుండా ప్రతిరోజు వాహనదారులు, బాటసారులు,ప్రయాణికులు,నిత్య అవసర వస్తువులకు మండలం కేంద్రాలకు రవాణా సాగిస్తుంటారు. ఇంత బాధలు అవస్థలు ఉన్న నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంత మంది ఆదివాసీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకోవెల్లిన పట్టించుకున్న దాఖాలు లెవనీ, ప్రజల మీద కనికరం లేదని, అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా బుక్కెడి నీళ్లు కోసం రహదారి వెంట ప్రయాణికులకు దాహం తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మానక దేవరవద్ద చెడిపోయిన చేతి పంపు బాగు చేసి బుక్కెడి నీళ్లు అందించాలని దాహం తీర్చాగలరని కోరుచున్నాము.

## మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు



**ఓదెల: మార్చి 14 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని పోత్కపల్లి గ్రామం లో మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఆటో డ్రైవర్లు అందరూ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఎదగాలని, మా కష్టాలు తొలగాలని వేడుకల్లో కోరుకోవడం జరిగింది. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో మేము ఆటోలు నడపలేకపోతున్నాము.ఫ్రీ బస్సుల వల్ల మా ఆటో డ్రైవర్ల ఫ్యామిలీలు రోడ్డున పడవలసి వచ్చింది. మేము బ్రతకడమే చాలా కష్టంగా ఉంది. ప్రభుత్వం మా ఆటో డ్రైవర్ల బాధలు అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మాకు ప్రభుత్వం ఎలక్షన్ టైం లో సంవత్సరానికి పన్నెండు వేలు, ఆర్థిక సాయం ఇస్తానని చెప్పడం జరిగింది. ఇంతవరకు ప్రభుత్వం నుండి ఏ ఒక్క ఆటో డ్రైవర్ కూడా ఆర్థిక సాయం అందలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మారుతి ఆటో యూనియన్ అధ్యక్షులు రంగు ఆనంద్ గౌడ్, యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అనధికారికంగా తూములు, కాలువకు అడ్డ కట్టలు వేయడం జరిగినచో కఠిన చర్యలు



**గుర్రంపోడు : మార్చి 14**
:ఏఎంఆర్ ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ లోని డిస్ట్రిబుట్రీ సంఖ్య 25. ఈ తూమునందు సుమారు 20,000 ఎకరాలకు గుర్రంపోడు, కనగల్లు, అనుముల మండలాల్లో ఆయకట్టు సాగు నీరు అందుస్తుంది. గత కొన్ని రోజుల నుండి కాలువ క్రింది చివరి భూములకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. తేది 2025 మార్చి 13 న జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నల్గొండ స్వయంగా కాలువ ప్రద్దకు వచ్చీ లక్ష్మిదేవి గూడెం నుండి మారేపల్లి వరకు. కాలువ వెంట తనిఖీలు నిర్వహించారు.రైతులతో మాట్లాడారు వారి సమస్య తెలుసుకోని ఇరిగేషన్ డిపార్ట్మెంటు వాళ్లకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. తేదీ 2025 మార్చి 13 రాత్రి కోయగురోనిబావి గ్రామం, గుర్రంపోడు మండలం ప్రద్ద ఉన్న తూముగేటు మూసివేసి నారు. కాలువ నీళ్ళు సరఫరా నిలిచి పోయింది. కాలువపై అనధికారికంగా తూములు, కాలువకు అడ్డు కట్టలు వేయడం, చేపల చెరువుల్లోకి నీళ్లను మళ్లించడం, వంటి చర్యల వలన చివరి భూములకు సాగునీరు అందడంలేదు. దీని ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైన తెలిపిన చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు.

## రేపటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట




**ఎండల తీవ్రత దృష్ట్యా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ఆదేశాలు**

**తెలంగాణ: మార్చి 14,**
ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశం

## మెర్లపాలెం గ్రామంలో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం : మార్చి 14,**
ఆత్రే యపురం మండలం మెర్లపాలెం శివారు వానంశెట్టి వారిపాలెంలో మండల ప్రజా పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో 24 లక్షల రూపా యలతో నిర్మించిన అద నపు గదుల నిర్మాణాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యాన ందరావు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి అవస రమైన నిధులను గ్రామస్థులు సేకరించి పనులు పూర్తి చేసి పాఠశాలను సిద్ధం చేసిన వారిని అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాలకు అవస రమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు త్వరగతిన పనులు పూర్తి చేస్తామని సత్యానందరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కె వి సత్యనారాయణ రెడ్డి, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, మెర్ల రాము,మలవరపు నాగరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న విద్యా సంవత్సరం నుండి "తల్లికి వందనం" పథకం అమలు



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మార్చి 14,** రానున్న విద్యా సంవత్సరంలో తల్లికి వందనం పథకం అందుబాటులోకి వస్తుం దని ఎంతమంది పిల్లలు ఉంటే ఇంట్లో అందరికీ ఈ పథకం వర్తిస్తుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలి పారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పి దాలతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలోకి నెట్టివేయ్యబడిందని, ప్రభు త్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని, మూడు లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఎస్టిలకు 75000 బీసీలకు 50,000 అదనంగా మంజూరు చేస్తున్నట్టు, ఎలక్ట్రికల్ రంగంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీలకు ఫ్రీగా సోలార్ కరెంటును ఇవ్వనున్నట్టు, అదేవిధంగా గిరిజన గ్రామాలు ద్వారా మందులు పంపిణీ చేయనున్నట్టు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు అధిక మొత్తంలో పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. మూడో బిడ్డ పుట్టినా సంబంధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి లభించే అన్ని సౌకర్యాలు అందుతాయని, ప్రతిపక్ష హెూదా అనేది ప్రజలు ఇస్తారని స్పీకర్ కాదని అన్నారు. అసెంబ్లీ అంటే మాకు దేవాలయం అని, తల్లికి చెల్లికి విలువ ఇవ్వని వ్యక్తి ఆడవారి భద్రత గురించి మాటాడడం ఎంతవరకు సబబు అని ఎద్దేవా చేశారు. నిజాయితీ ఉంటే అసెంబ్లీలో
వచ్చి నిరూ పించు కోవాలని, మీ ప్రభుత్వం శంకుస్థాపన చేసి వది లేసిన నిర్మాణాలు మేము పూర్తి చేస్తున్నామని అనా న్రరు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, అబి .మా నులు, కార్యకర్తలుఅధికసంఖ్యలో హాజ రయ్యారు.

## కొప్పోలు వెంకటాపురం గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాలు



**గుర్రంపోడు :మార్చి 14, :**గుర్రంపోడు మండలం కొప్పోలు వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు రామగిరి అనిల్ రావు ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగుల పండుగ.అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హెూలీ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని గుర్రంపోడు మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూలీ పండుగ సందర్భంగా గ్రామ యువత,పెద్దలు అందరూ కలిసి పార్టీలకు సంబంధం లేకుండా హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో లో ఘనంగా హెూలీ సంబరాలు



**గుర్రంపోడు :మార్చి 14 :**రంగుల పండుగఅందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలి ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హెూలీఅందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని గుర్రంపూడ్ మండల కేంద్రంలో లో శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా గ్రామ యువత, పెద్దలు అందరూ కలిసి పార్టీలకు సంబంధం లేకుండా హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.

## పూరషులు ఆడవాళ్లు లాగా రెడీ అయిపోతారు



**కౌటాల : మార్చ్ 14,**
కౌటాల మండలంలోని గుడ్లబోరి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా వింతైన ఆచారం కొనసాగుతుంది. హెూలీ వచ్చిందంటే చాలు జంబల కిడిపంబ తరహాలో పురుషులు ఆడవాళ్లు లాగా చీరలు కట్టుకొని నగలు, పూలు సింగారించుకొని అలంకరణ చేసుకుంటారు. ఆటపాటలతో తబల వాయిస్తూ, నృత్య ప్రదర్శన చేస్తూ..ఊర్లో వాళ్ళని వారి యొక్క ప్రదర్శనతో సంతోష పరుస్తారు.ఇలా చేయడం వల్ల ఎక్కువ పంటలు పండుతాయని, గ్రామానికి కష్టాలు రాకుండా ఉంటాయని, ఇంట్లో ఏ సమస్యలు లేకుండా ఉంటాయని వారి నమ్మకం. హెూలీ సందర్భంగా తమ గ్రామంలో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ఇలా చేస్తారు. గ్రామంలో హెూలీ పండుగ సందర్భంగా రెండు రోజులపాటు వింత సంప్రదాయం ఆచరిస్తారు.

## హెూలీ పండుగలో పాల్గొన్న మహిళలు

**రంగుల లోకంలో రంగుల పండగ సంబరాన్ని చేసుకున్న ఆదివాసి మహిళలు**
**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ**



**ఆసిఫాబాద్: మార్చ్14:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాడి బండ గ్రామంలో హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్య క్షురాలు కోరెంగ మాలశ్రీ, ఆదివాసి మహిళలు.
సంవత్సరానికి ఒకసారి వచ్చే రంగుల పండుగ హెూలీ. ఈ పండగ అందరి మనసుల్లో ఒక రంగుల ప్రపంచాన్ని తేవడానికి మనుషులందరినీ ఒక దాటికి తీసుకోవచ్చు ఒక ఉత్సవమైన వాతావరణం తీసుకువచ్చి గణమైన పండుగ చేసుకుంటారు. పాడిబండ గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొరెంగ మాలశ్రీ మహిళలతో కలిసి హెూలి పండగ సంబరాలు జరుపుకున్న ఈ సందర్భంలో, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షురాలు కోరెంగ మాల శ్రీ మాట్లాడుతూ.. ఈ పండగ బావ -మరదలు ఆడపడుచులు చేసుకునే పండుగ హెూలీ. ఆలాంటి పండగని మహిళలందరూ ఘనంగా నిర్వహించు కోవాలని వారు తెలియజేశారు. అందరికీ హెూలి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు కోరేంగా మాల శ్రీ,, ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ధూల్‌పేట్‌లో గంజాయి కలకలం

**హైదరాబాద్ : మార్చి 14, :** హైదరాబాద్ దూల్పేట్ లో ఐస్‌క్రీమ్‌లు, స్వీట్ల ముసుగులో గంజాయి అమ్మకాలుహెూలీ సందర్భంగా విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు.కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లో గంజాయి బాల్స్ కలిపి సరఫరా.
పోలీసుల అదుపులో సత్యనారాయణ్ సింగ్ అనే వ్యక్తి.

# షాద్ నగర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలకు ఘన సన్మానం

**షాద్ నగర్, మార్చి 14:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్‌లో 300 మంది అంగన్వాడి కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి అనురాధ మాట్లాడుతూ, అంగన్వాడి కార్యకర్తలు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. సభాధ్యక్షురాలు శ్రీమతి తాంద్ర విశాలాశ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నపిల్లల పోషణ, ఆరోగ్యం, మహిళా సంక్షేమంలో అంగన్వాడి టీచర్ల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. నిత్యం సేవా భావంతో అంగన్వాడి కార్యకర్తలు మహిళల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నారని విశాల అంగన్వాడీ టీచర్లను కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్నసిడిపిఓ షబానా మాట్లాడుతూ, అంగన్వాడి కార్యకర్తల సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, వారి సేవలను గుర్తించి మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆర్టీసీ డిపో మేనేజర్ ఉష మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయాలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సబియా సుల్తానా మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో, ధైర్యంతో ముందుకు సాగాలని మహిళల్లో ధైర్యాన్ని నింపారు. మహిళా మండలి నేత శ్రీమతి అలియా సుల్తానా మాట్లాడుతూ.. స్త్రీ శక్తి చాలా గొప్పదని, స్త్రీ లేని సమాజాన్ని ఊహించలేమని, స్త్రీ ఒక ఇస్త్రీ పెట్టె లాంటిదని ముడతలు తీస్తుందే తప్ప బట్టలు చింపేది కాదని ఉదాహరణలు ఇచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను గౌరవిం చటం మా బాధ్యత అని దానిలో భాగంగానే ఈరోజు మా సంస్థ ద్వారా మహిళలను సన్మానించి గౌరవిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ వెంకన్న బాబు మాట్లాడుతూ... మహిళ ఒక సృష్టికర్త అని, సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీని గౌరవించిన ప్రతి చోట దేవతలు సంచరిస్తారని స్త్రీ శక్తి ని గుర్తించిన నాడే మానవ మనుగడ కొనసాగుతుందని ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీమతి సులోచన, రిటైర్డ్ సిడిపిఓ నాగమణి, మెడికల్ ఆఫీసర్ విజ యలక్ష్మి, సిసిఐ రాష్ట్ర నాయ కురాలు ప్రవీణ, అంగన్వాడి కార్యకర్తలు, సమాజ సేవకులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక మహిళా సంఘాల నాయకులు పాల్గొ న్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిసిఐ మరియు సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.




## చెన్నారావుపేట పోలీసులను అభినందించిన నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్



**చెన్నారావుపేట: 14 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీసులను అభినందించిన నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్.ఇటీవల కాలంలో మండలంలోని ఇందియా తండాలో బుధవారం రాత్రి జరిగిన దొంగతనంలో 24 గంటల్లో నిందితుడిని పట్టుకున్న సందర్భంగా అభినందించారు. సుమారు ఇంట్లో ఉన్న 20 తులాల వెండి ఆభరణాలు, అర తులం బంగారం, కమ్మలు, 70వేల రూపాయలు దొంగలించినట్లు పోలీసులు తెలిపారు.గురువారం బాధితురాలు బుజ్జి చెన్నారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి విచారణ నిర్వహించి గురువారం నిందితున్ని పట్టుకు న్నారు.అనంతరం బాధితురాలు తన వస్తువులను, నగదు పైసలను అప్పగించారు. నిందితుడిని పట్టుకోవడంలో ముఖ్యపాత్ర వహించిన విజయ్ కుమార్ అనే కానిస్టేబుల్ నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ సన్మానించారు.

## మధుమేహానికి ప్రకృతి ప్రసాదం.. రోజు ఈ ఆకులు రెండు తింటే చాలు..

చేదుగా ఉండే కాకరకాయ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. కానీ, కాకం కాయలోనే కాదు, దాని ఆకుల్లో కూడా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. కాకరకాయ ఆకులను తరచుగా ఆహారంలో భాగంగా తీసుకోకపోయినా, వాటిని ఉపయోగించడం వల్ల కలిగే లా భాలు తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోతారు. ఈ ఆకుల రసం, కషాయం, పొడి రూపంలో తీసుకోవడం ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేసుకో వచ్చు.




కాకరకాయ ఆకుల్లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాదు, వీటిలో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి ఖనిజ లవణాలు కూడా సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకల దృఢత్వానికి, రక్తహీనతను నివారించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి.మధుమేహ నియంత్రణ: కాకరకాయ ఆకుల్లో 'కెరటిన్' అనే ప్రత్యేకమైన పదార్థం ఉంటుంది. ఇది రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కాకరకాయ ఆకుల రసాన్ని క్రమం నియంత్రణలో ఉంటాయి.


# డయాబెటిస్ మూత్రపిండాలను దెబ్బతీస్తుందా.. ఇది ప్రాణాలకే ప్రమాదమా?



డయాబెటిస్ (మధుమేహం) నేడు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటం వలన సంభవిస్తుంది. డయాబెటిస్ మూత్రపిండాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది..శరీరంలోని అద్భుత వడపోత వ్యవస్థ మూత్రపిండాలు:మూత్రపిండాలు మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి రక్తాన్ని శుద్ధి చేసి, వ్యర్థ పదార్థాలను, అదనపు ద్రవాలను మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. అంతేకాకుండా, ఇవి రక్తపోటును నియంత్రించడంలో, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.డయాబెటిస్ ఉన్నవారిలో అధిక రక్త చక్కెర స్థాయిలు కాలక్రమేణా మూత్రపిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తాయి. దీనిని 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అంటారు. ఈ రక్తనాళాలు దెబ్బతినడం వలన మూత్రపిండాలు రక్తాన్ని సరిగ్గా వడపోయలేవు. ఫలితంగా, వ్యర్థ పదార్థాలు, విషపదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది.డయాబెటిక్ నెఫ్రోపతీ: నిశ్శబ్ద హంతకుడుడయాబెటిక్ నెఫ్రోపతీ చాలా నెమ్మదిగా ముదిరే వ్యాధి. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అందుకే దీనిని 'నిశ్శబ్ద హంతకుడు' అని కూడా అంటారు. వ్యాధి ముదిరే కొద్దీ కాళ్ల వాపు, అధిక రక్తపోటు, మూత్రంలో ప్రోటీన్, తరచుగా మూత్రవిసర్జన, అలసట, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?డయాబెటిస్ ఉన్నవారు తమ మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం: మందులు, ఆహార నియమాలు, వ్యాయామం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలి. అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధిని మరింత వేగంగా ముదిరేలా చేస్తుంది. కాబట్టి, రక్తపోటును 130/80 కంటే తక్కువగా ఉంచుకోవాలి.ఆరోగ్యకరమైనఆహారం తీసుకోవడం:పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చేయాలి.

## "సైలెంట్ కిల్లర్".. గుండె ధమనుల బ్లాకేజీ ప్రారంభ సంకేతాలు ఇవే.. జాగ్రత్త మరి!

మన శరీరంలో గుండె అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది నిరంతరం రక్తాన్ని పంప్ చేస్తూ, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ మరియు పోషకాలను అందిస్తుంది. అయితే, కొన్నిసార్లు గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు కొవ్వు, కొలెస్ట్రాల్ మరియు, ఇతర పదార్థాలతో నిండిపోయి, మూసుకుపోతాయి. దీనినే వైద్య పరిభాషలో 'అథెరోస్క్లెరోసిస్' అంటారు. ఈ పరిస్థితి చాలా ప్రమాదకరమైనది, ఎందుకంటే ఇది గుండెపోటు, స్ట్రోక్ మరియు ఇతర ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది.గుండె ధమనులు మూసుకుపోవడం అనేది నెమ్మదిగా జరిగే ప్రక్రియ, దీనిని తరచుగా "సైలెంట్ కిల్లర్" అని పిలుస్తారు. ఎందుకంటే, చాలా సంవత్సరాల వరకు ఎటువంటి లక్షణాలు కనిపించకపోవచ్చు, కానీ ఒక్కసారిగా గుండెపోటు లేదా ఆకస్మిక మరణానికి దారితీయవచ్చు. అందుకే, ప్రారంభ సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం. మీ శరీరం పంపే సూచనలను అర్థం చేసుకోవడం ద్వారా, మీరు త్వరగా వైద్య సహాయం పొందవచ్చు, తద్వారా ప్రాణాంతక సమస్యలను నివారించవచ్చు.ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం:ఇది అత్యంత సాధారణ లక్షణం. ఛాతీలో బిగుతుగా అనిపించడం, ఏదో బరువు పెట్టినట్లు అనిపించడం, నొప్పి, మంట లేదా ఒత్తిడి లాంటి భావన కలగవచ్చు. ఈ నొప్పి కొన్ని నిమిషాల పాటు ఉండవచ్చు లేదా వచ్చిపోతూ ఉండవచ్చు. విశ్రాంతి తీసుకున్నా కూడా నొప్పి తగ్గకపోతే, అది గుండెపోటుకు సంకేతం కావచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది:ఊపిరి ఆడకపోవడం, ఆయాసం, ఊపిరి తీసుకోవడానికి కష్టపడటం వంటి లక్షణాలు కనిపించవచ్చు. శారీరక శ్రమ చేసినప్పుడు మాత్రమే కాకుండా, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా ఈ సమస్యలు రావచ్చు. చేతులు, భుజాలు, మెడ, దవడ లేదా వీపు భాగంలో నొప్పి. ఛాతీలో నొప్పి లేకుండా, శరీరంలోని ఇతర భాగాలలో కూడా నొప్పి రావచ్చు. ముఖ్యంగా ఎడమ చేతిలో నొప్పి, భుజం నొప్పి, మెడ, దవడ లేదా వీపు భాగంలో నొప్పి కలగవచ్చు.విపరీతమైన అలసట:ఎటువంటి కారణం లేకుండా విపరీతంగా అలసిపోవడం, నీరసంగా అనిపించడం, రోజువారీ పనులు చేయడానికి కూడా శక్తి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా మెదడుకు రక్త సరఫరా తగ్గడం వల్ల తల తిరగడం, కళ్ళు తిరగడం, మూర్ఛపోయే అవకాశం ఉంది.గుండె దడ – చల్లని చెమటలు:అకస్మాత్తుగా చల్లని చెమటలు పట్టడం, చర్మం చల్లగా, జిగటగా మారడం గుండె సంబంధిత సమస్యలకు సంకేతం. మరో వైపు గుండె ధమనులు మూసుకుపోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడి వికారం, వాంతులు, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు. గుండె వేగంగా కొట్టుకోవడం, క్రమం తప్పి కొట్టుకోవడం, గుండె దడ వంటి లక్షణాలు కనిపిస్తాయి.ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు:ఈ లక్షణాలు ఏవైనా కనిపిస్తే, వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా, మీకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం,



ఊబకాయం, ధూమపానం అలవాటు లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే, మరింత జాగ్రత్తగా ఉండాలి.ప్రారంభ దశలోనే గుర్తించడం ఎలా?క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. మీ వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించడం ముఖ్యం. సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.గుండె ధమనులు మూసుకుపోవడం అనేది నిశ్శబ్దంగా ప్రాణాలు తీసే ప్రమాదం ఉంది.

## హెూలీ ఆటలతో కవ్వించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు



**షాద్ నగర్ మార్చ్14:** హెూలీ పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు హెూలీ పండుగ ను ఘనంగా నిర్వహించుకున్నారు. రంగుల కేలి హెూలీ అంటు ఒకరిపై ఒకరు రంగులు వేసుకుంటూ ఆనందం తో హెూలీ పండుగ జరుపుకున్నారు.

## కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా హెూలీ సంబరాలు

**/ మద్దూరు, (మార్చి 14) :** మద్దూరు మండల కేంద్రంతో పాటు కొడంగల్ నియోజకవర్గం లోని



అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందం, అలాంటి హెూలీ పండుగ రోజు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరు రంగులు చల్లుకొంటూ హెూలీ పండుగను జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లోని చిన్నారులు మోదుగ పువ్వు తో తయారు చేసిన సహజ సిద్ధమైన రంగులను ఒకరిపై మరొకరు చల్లుకొని హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులతో పాటు చిన్నారులు, మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలం లో ఘనంగా రంగుల పండుగ

**:-తొర్రూర్** :మహబూబాబాద్ జిల్లా తొర్రూరుమండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి తొర్రూరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో యువకులు చిన్నారులు పలు ప్రాంతాల్లో తిరుగుతూ రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకున్నారు.చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకోగా ఊరూవాడా వర్ణశోభితమైంది. ముఖ్యంగా వతీయువకులు సంబురాల్లో మునిగారు. దోస్తులతో కలిసి బైక్‌లపై తిరుగుతూ రంగులు పూసుకుంటూ



సందడి చేశారు. కూడళ్ల వద్ద నృత్యాలతో హెూరెత్తించారు.జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం కాగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సహజ రంగులతో హెూలీ జరుపుకున్నారు.డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ గణేష్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు వేడుకల్లో పాల్గొన్నారు. పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్ రెడ్డి, ఇతర నాయకులు హెూలీ వేడుకల్లో రంగులు పూసుకుని ఆనందంగా గడిపారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



**:-తొర్రూర్** :మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం పట్టణంలోని ప్రతిభా నగర్ లో హెూలీ ఉత్సవాలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని సందడి చేశారు.
ద్విచక్ర వాహనంపై కాలనీలో తిరుగుతూ కనిపించినవారందరికీ రంగులు పూసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని కాలనీవాసులు అన్నారు. హెూలీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, ముందుకు తీసుకెళ్తుందన్నారు. హెూలీలో రంగుల మాదిరిగా ప్రజలంతా ఒక్కటే అనే వేడుక ఈ హెులీ పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు
కొరవి సుధాక రాచారి, ఎల్లా గౌడ్, వెంకన్న శోభన్ గౌడ్, శేఖర్, రవి, కుమార్, వెంకట సోములు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో గుమ్మడికాయ నైవేద్యం వెనుక రహస్యమిదే!

**కొత్తకొండ :**కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రం లోని, హన్మకొండ జిల్లా, హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం, భీమదేవరపల్లి మం డలంలోని కొత్తకొండ గ్రామంలో ఉంది. ఈ ఆలయానికి చాలా విశేషమైన చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడైనా ఆలయాలలో కొబ్బరికా య లను నైవేద్యంగా సమర్పిస్తే, కొత్తకొండ వీర భద్ర స్వామి ఆలయంలో రాచ గుమ్మడి కాయలను నైవేద్యంగా నివేదిస్తారు. ఎన్నో ప్రత్యే కతలతో, గొప్ప స్థల పురాణంతో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతుంది. మిగతావారు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమినాడు 10 రోజులపాటు స్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ప్రతి సంవత్సరం జనవరి 10న వీరభద్రస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. కొత్తకొండ జాతరలో నిత్యం జరిగే కార్యక్రమాలు ఇవే11న గవ్యాతం, నిత్యోపాసన, నిత్యహోమం, నవగ్రహ హోమాలు, 12న బలిహరణ, సూర్యయంత్ర పతిష్టాపన, అరుణ పారాయణం నిర్వహిస్తారు. 13న ఏకాదశి రుద్రహోమం , 14న భోగిపండుగ రోజున చండీహోమం, వేదపారాయణం, 15న బండ్లు



ఆలయ చరిత్ర ఇదేదక్షయజ్ఞంలో వీరభద్రుడు దక్షుని సంహరించి, ఆపై తపోవనార్ధిగా మారి కొత్తకొండ గుట్టపై తపస్సు చేసి స్వయంభువుగా వెలిశారని చరిత్ర చెప్తుంది. క్రీ.శ 1600వ సంవత్సరం కాలంలో, అంటే కాకతీయుల కాలంలో వంటచెరుకు కోసం ఉల్లిగడ్డ దామెర, కడిపికొండకు చెందిన కొందమంది కుమ్మరులు ఎడ్లబండ్లతో కొత్తకొండ వద్ద ఉన్న కొండపైకి వెళ్లారు. వంటచెరుకు దొరికిన తరువాత అలసి పోయిన కుమ్మరులు నిద్రపోయారు. కాసేపటి తరువాత లేచి చూడగా, ఎడ్లు కనబడ కపోవడంతో రాత్రి అక్కడే పడుకున్నారు.గుట్టపై నుండి క్రిందికి తెచ్చిన ప్రతిష్టించిన కుమ్మ రులుఆ రాత్రి వారికి వీరభద్రుడు కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి అక్కడ ఆలయంలో ప్రతిష్ఠిస్తే వారి ఎడ్లు దొరు కుతాయిని చెప్పారట..గుట్టకింద దూదిఎ ాత్తలలో విగ్రహాన్ని ఉంచి, ఆయనను క్రిందికి తెచ్చి వీరభద్రస్వామిని ప్రతిష్ఠించినట్లు, ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థాని కులు తెలుపుతుంటారు. అప్పట్లో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మహామ్మాయి దేవత ఉండేది. ఆమెను బయట ప్రతిష్టించి వీరభద్ర స్వామిని లోపల ప్రతిష్టించి అప్పటి నుండి పూజలు చేస్తున్నారు.కొత్తకొండ జాతర విశేషాలుకాకతీయుల కాలం నాటి ఈ దేవాలయం రాళ్ళ మధ్య సుందరంగా బంధురంగా నిర్మించబడింది. ఇలాంటి శిలామ యమైన ప్రదేశంలో కూడా కొండపై ఐదు కొలనులు నిత్యం నీటితో నిండి ఉండటం వీరభ ద్రస్వామి మహత్యమే అని గ్రామ ప్రజలు చెప్పుకుంటారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం ప్రతి సంవత్సరం జనవరి నెలలో సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి మారిన సంక్రాంతి రోజు ఇక్కడ జాతర జరుగుతుంది.సంక్రాంతి నాడు ఎడ్ల బండ్లతో కుమ్మరుల మొక్కులుకొత్తకొండ జాతర ప్రాధాన ఆకర్షణ సంక్రాంతి రోజున నేటికీ కుమ్మరులు ఎడ్ల బండ్లలో వచ్చి మొదట మొక్కులు సమర్పిస్తారు. ఆ తర్వాతనే తిరుగుట, శత రుద్రాభిషేకం, ఉత్తరాయణ పుణ్యకాల పూజ, 16న నాగవెల్లి, వసం తోత్సవం, 17న గణపతి పూజ, స్వామివారి త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలు అనంతరం స్వామివారి గ్రామ పర్యటన జాతరలో ముఖ్య ఘట్టాలుగా ఉం టాయి.వీరశైవులు ఖడ్గాలు ధరించి జాతర సమయంలో విన్యాసాలుఏటా సంక్రాంతి జాతర సందర్భంగా భక్తులు గండాలు తీరాలని గండదీపం పెడతారు. వీరభద్రునికి వెండి, బంగారంతో చేసిన కోరమీసాలు సమర్పిస్తారు. వీరశై వులు ఖడ్గాలు ధరించి ప్రభలు, బీరభ దపల్లెరం చేస్తారు. స్వామి వారిని వైశ్యులు వారి ఇలవేల్పుగా పూజిస్తారు. ప్రతి శ్రావణ మాసంలో వందలాది మంది భక్తులు స్వామి వారి మాలను ధరించి 27 రోజులు దీక్షలు చేపడతారు.కోరి కొలిచే వారి కొంగు బంగా రంగా వీరభద్రస్వామిఇక్కడి వీరభద్రస్వామికి ప్రత్యేక మహిమలు ఉన్నట్లు భక్తుల చాలా బలంగా నమ్ముతారు. కోరి కొలిచే వారి కొంగు బంగారంగా వీరభద్రస్వామి భక్తులను కరుణిస్తారని చెప్తారు. సంతానం లేనివారు స్వామి వారికి కోరమీసాలు సమర్పించుకుంటే పుత్రసంతానం కలుగుతుందని, కోడెను కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు స్వామిని దర్శిస్తే చాలుఈ ఆలయానికి ఒక్క తెలంగాణా రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, విదేశాల నుండి కూడా భక్తులు వస్తారు. స్వామి వారి మహత్యం తెలిసిన వారు కుజ దోషంతో పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు ఎక్కువగా ఈ ఆలయానికి వచ్చి వీరభద్రుడికి మొక్కితే వారికి కోరిన కోర్కెలు తప్పక తీరుతాయని చెప్తారు. కోర్కెలు తీరిన వారు స్వామి వారికి మొక్కులు చెల్లిం చుకు ంటారు.గుమ్మడికాయల నైవేద్యం వెనుక రహ స్యం ఇదేఇక్కడ రాచ గుమ్మడికాయ మొక్కులకు చాలాపెద్ద చరిత్రే ఉంది.

# హోలీ వేళ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఆ రంగుల్లో రేషన్ కార్డులు

**హైదరాబాద్:**కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కారు కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉండొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారితో పాటు ఎగువన ఉన్నవారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా మంత్రి తెలిపారు. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్ కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి రేషన్ సరుకుల సరఫరా ఉండదు. ఏపీఎల్ వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ ఛార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో ఎవరికీ ఎలాంటి అపోహలు అవసరం లేదని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఇప్పటికే పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కలర్ కార్డులు, తెల్ల కార్డులు ఉన్న వారికి ట్రై కలర్ కార్డులు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన చేశారు.



అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీ చేయాలని, గులాబీ కార్డులను గ్రీన్ కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపు కార్డులుగా మాత్రమే ఉపయోగపడతాయన్నారు. ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్డులపై ఎవరెవరి ఫోటోలు ఉండాలన్నది ప్రస్తుతానికి బయటపెట్టలేమన్నారు.మరో వైపు చిప్ తో కూడి స్మార్ట్ రేషన్ కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్డుల డిజైన్ పూర్తయిందని.. వచ్చే నెలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీకి ఇంకా పూర్తి స్థాయిలో సమాయత్తం కాలేదని చెప్పిన మంత్రి ఉత్తమ్.. మే నుంచి బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# ఢిల్లీ కి ఏమాత్రం తగ్గకుండా... ఏపీ లిక్కర్ స్కామ్ లో షాకింగ్ విషయాలు!



**ఢిల్లీ :**దేశ రాజకీయాల్లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఏ స్థాయిలో సంచలనంగా మారిందనే సంగతి తెలిసిందే. కేసు హస్తినలో అ యినా.. దక్షిణాది రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర షాకింగ్ పరిణా మాలను తెరపైకి తెచ్చింది. ఈ సమయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు చెబుతోన్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారం కూడా హస్తిన స్కామ్ కు ఏమాత్రం తగ్గేలా లేదనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది.అవును... గత ప్రభుత్వ హయాంలో ఏపీలోని లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపణలు వినిపించిన వేళ.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. వైసీపీ మద్యం విధానం వల్ల రాష్ట్రానికి సుమారు రూ.18,860 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. ఇదే సమయంలో సిట్ ని ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా... లిక్కర్ పాలసీ వ్యవహారంపై సమగ్ర విచారణ కోసం విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నేతృత్వంలో మరో ఆరుగురు సభ్యు లతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందన్ని (సిట్) ఏరా ్పటు చేసింది. ఈ సమయంలో పలు కీలక విషయాలు తెరపైకి వస్తున్నాయని తెలుస్తోంది. ఈ సమయంలో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపాయి.వాస్తవానికి జగన్ హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించేందుకు అంగీకరించినవారికే మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టడం, వారి నుంచి ముడుపులు వసూలు చేయడం వంటి బాధ్యతలు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నిర్వహించేవారనే ఆరోపణలు బలంగా వినిపించేవని అంటారు. ఈ మేరకు సీఐడీ, సిట్ దర్యాప్తుల్లోనూ దీనికి సంబంధించి కీలక ఆధారాలు లభ్యమయ్యాయని అంటున్నారు.ఈ నేపథ్యంలో విజయసా యిరెడ్డి స్పందిస్తూ... లిక్కర్ స్కామ్ లో కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేసిన పరిస్థితి అనే చర్చ ఇప్పుడు వైరల్ గా మారింది. దీంతో... లిక్కర్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో స్కామ్ జరిగిందనే విషయాన్ని సాయిరెడ్డి చెప్పకనే చెప్పారనే చర్చ బలంగా మొదలైందని చెబుతున్నారు. ఇదే విషయాన్ని మంత్రి అసెంబ్లీలో వివరించారు!బడ్జెట్ పద్దులపై చర్చకు సమాధానం ఇచ్చిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర... దశలవారీగా మద్యపాన నిషేదం చేస్తామని చెప్పిన జగన్ మాట తప్పారని.. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నరని.. దీనిపై విచారణ జరుగుతోందని అన్నారు. మద్యంపై వచ్చే భవిష్యత్ ఆదాయాన్ని 2033 వారకూ తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. మద్యం ధరల్ని 150 శాతం పెంచారని తెలిపారు.ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి విషయాన్ని ప్రస్థావించారు మంత్రి కొల్లు రవీంద్ర. ఇందులో భాగంగా.. గత ప్రభుత్వంలో ఎలా వసూలు చేశారో.. అవి బాస్ కు ఎలా అందజేశారో.. ఏ1 అయిన ఆనాటి ముఖ్యమంత్రికి దగ్గరగా ఉండే ఏ2 స్పష్టంగా చెప్పారని వివరించారు.

# ‘రంగు పడుద్ది’... హోలీ వేళ సజ్జనార్ మార్క్ వార్నింగ్!

**హైదరాబాద్:**దేశవ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రజలు మునిగి తేలుతున్నారు. యువత హోలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని చెబుతున్నారు. ఈ సమయంలో "రంగు పడుద్ది" అంటూ ఎక్స్ వేదికగా ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి పోస్ట్ దర్శనమిచ్చింది. అనంతరం వైరల్ గా మారింది. ఇంతకూ ఆ పోస్ట్ ఎందుకంటే... "బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే..." జరిగే పరిణామాలను హెచ్చరిస్తూ!అవును... జూదం ఆడి బాగుపడిన వ్యక్తి ఎవరూ ఉండరని పెద్దలు చెబుతుంటారు. ఎప్పుడూ జూదం ఆడించేవాళ్లే బాగుపడతారు తప్ప.. జూదం ఆడేవాళ్లు కాదని చెబుతుంటారు. వాస్తవానికి ఒకప్పుడు పట్టణాల్లో గుర్రపు పందేలు వంటివి భారీ జూదాలుగా ఉంటే... గ్రామాల్లో పేకాట, గుండాట, కోడి పందేలు వంటివి చాలా కుటుంబాలను రోడ్లపైకి తెచ్చేశాయని చెబుతారు.అయితే ప్రస్తుతం ఈ జూదం రూపం మార్చుకుంది.. ఆన్ లైన్ లో



బెట్టింగ్ యాప్స్ రూపంలో పట్టణాలు, నగరాలు, మెట్రో పాలిటన్లు, గ్రామాలు అనే తారతమ్యాలేమీ లేకుండా ఎన్నో కుటుంబాలను బలితీసుకుంటున్న పరిస్థితి. ఇక ప్రధానంగా ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే ఈ బెట్టింగ్ యాప్ ల సందడి మామూలుగా ఉండదని అంటారు. ఈ సమయంలోనే సజ్జనార్ ఈ విషయాన్ని ఓ క్యాంపెయిన్ లా నడుపుతున్నారు!ప్రధానంగా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు అమాయకపు యువతను లక్ష్యంగా చేసుకొని బెట్టింగ్ యాప్ ల వైపు మళ్లిస్తున్నారనే విషయం సంచలనంగా మారింది. అలాంటి వారి విషయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ తనదైన శైలిలో బుద్ధి చెబుతున్నారు. ఇలాంటివాటిని ప్రమోట్ చేసే ఇన్ ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు లకు సూచిస్తున్నారు.ఈ క్రమంలో... హోలీ పండుగ సంద ర్భంగా ఎక్స్ వేదికగా వార్నింగ్ ఇచ్చారు ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఇందులో భా గంగా... బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసేవారికి రంగు పడు ద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా అలాంటి వారిని ఎంత మందిని బ్లాక్ చేశారో చెప్పాలంటూ యూజర్లను సజ్జనార్ తన ప్రశ్నించారు.

# ఆశలు ఇంకా ఉన్నాయంటున్న యనమల



**హైదరాబాద్:**తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా మాజీ మంత్రి యనమల రామక్రిష్ణుడు ఉన్నారు. ఆయన 1983 నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ గా పార్టీలో మేధావి వర్గం ప్రతినిధిగా అన్ని విధాలుగా యనమల కనిపిస్తారు.వీటికి మించి ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితులుగా ఉంటారు. బాబు యనమల మధ్య అరమరికలు లేని స్నేహం ఉంది. బాబు సీఎం అయితే యనమల ఆర్థిక మంత్రిగా పక్కన ఉండాల్సిందే. అయితే ఈ సంప్రదాయం తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో లేకుండా పోయింది.ఇక యనమల విషయం చూస్తే ఆయన ఇపుడు ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు. తాజాగా అయిదు ఎమ్మెల్సీ సీట్లు శాసనమండలిలో ఖాళీ అయితే అయిదూ భర్తీ అయ్యాయి. అందులో యనమల సీటు కూడా ఉంది. ఆ విధంగా ఆయన ఈ నెలాఖరులో మండలి నుంచి సీనియర్ సభ్యుడిగా పదవీ విరమణ చేయనున్నారుమరి యనమల రాజకీయం ఏ విధంగా సాగుతుంది, ఆయన ఏమి చేయబోతారు అన్నది అందరిలోనూ ఉన్నవే. రాజకీయ వర్గాలలో అయితే యనమలకు మళ్ళీ ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం ఒక పెద్ద చర్చగానే ఉంది. దానికి బదులు యనమలే చెప్పేశారు. అసెంబ్లీ లాబీలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్తు రాజకీయ జీవితం గురించి వివరించారు.తనకు పార్టీ రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందని ఆయన గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలియచేశారు. ఇక తాను ఎమ్మెల్సీగా రిటైర్ అయినట్లే అన్నారు. అదే సమయంలో తనకు రాజ్యసభకు వెళ్ళాలని ఉందన్న కోరికను పెద్దాయన బయటపెట్టారు. భవిష్యత్తులో పార్టీ తనకు ఆ అవకాశం ఇస్తే రాజ్యసభ సభ్యుడు అవుతాను అని ఆయన అన్నారు.అది కాదూ కూడదు అనుకుంటే ఇక రాజకీయాల నుంచి పూర్తిగా రిటైర్ అయి విశ్రాంత జీవితం గడుపుతాను అని ఆయన చెప్పారు. పదవీ విరమణ తరువాత ఏమి చేస్తారు అని తనను అడుగుతున్న శ్రేయోభిలాషులు, మిత్రులకు తాను ఇదే చెబుతున్నాను అని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన రోజున చంద్రబాబు తనకు ఫోన్ చేసి అన్నీ చెప్పారని అభ్యర్థుల ఎంపికను తాను స్వాగతించానని యనమల చెప్పడం విశేషం. ఇదే సందర్భంలో ఆయన మరో కామెంట్ కూడా చేశారు. రాజకీయాలు ప్రస్తుతం చాలా ఖరీదు అయిపోయాయని అన్నారు. అది ప్రజాస్వామ్యానికి మంచివి కానే కాదని అన్నారు.ఇవన్నీ పక్కన పెడితే యనమల ఆశలు రాజ్యసభ సీటు మీద ఉన్నాయని తెలుస్తోంది. 2026లో ఏపీ నుంచి నాలుగు ఎంపీ సీట్లు ఖాళీ అవుతాయి. మరి ఇందులో యనమలకు ఒకటి ఇస్తారా అన్నది చర్చగా ఉంది. టీడీపీలో సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు కొత్త వారికి చాన్స్ ఇచ్చే పద్ధతి సాగుతోంది. దాంతో యనమల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది చూడాలి. ఏది ఏమైనా యనమల అయితే ఈ నెలాఖరు నుంచి ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు అన్నది అయితే రూఢీగా తెలుస్తున్న విషయం.

# బ్రెజిల్ లో ఒంగోలు అవు సందడి మామూలుగా లేదు..

**బ్రెజిల్ :**ఒంగోలు జాతి పశువుల ప్రత్యేకతల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనే సంగతి తెలిసిందే. దేశవిదేశాల్లో ఈ జాతి పశువుల సందడి పీక్స్ లో ఉంటుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతీ పశువు రికార్డ్ ధర పలికినట్లు మీడియాలో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇంతకూ ఈ ఆవు ధర ఎంతో తెలుసా?.. అక్షరాలా రూ.41 కోట్లు!అవును... బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతి ఆవు ధర రూ.41కోట్లు పలకడం ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బ్రెజిల్ లో నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతీ ఆవు (వియాటినా 19 రకం) ఈ అధిక ధరకు అమ్ముడై, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆవుగా రికార్డ్ సృష్టించిందంటూ కథనాలు వచ్చాయి.వివరాల్లోకి వెళ్తే... ఒంగోలు జిల్లా కేంద్రానికి సుమారు 12 కి.మీ. దూరంలోని "కరవది" గ్రామం ఒకప్పుడు ఒంగోలు జాతి పశువులకు పెట్టింది పేరు. 1960ల్లో ఈ ఊరికి చెందిన పోలవరపు హనుమయ్య.. ఓ బ్రెజిల్ దేశస్తుడికి ఆవును, ఎద్దును అమ్మగా.. వాటి సంతతికి చెందిన ఆవు



ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్ లో రికార్డ్ ధర పలికింది.దీంతో... పోలవరపు చెంచురామయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మాజీ సర్పంచ్ పోలవరపు వెంకట్రామయ్య... తమ గ్రామానికి చెందిన ఆవు వల్ల దేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే సమయంలో... ఇప్పటికే ఆ ఎద్దు వీర్యాన్ని బ్రెజిల్ లో భద్రపరిచారని ఒంగోలుకు చెందిన రైతు, డాక్టర్ చుంచు చెలమయ్య అన్నారు!తెల్లని శరీరం, చూపరులను ఆకట్టుకునే మూపురం, రంకెల్లో రాజసం కలగలిపిన ఈ ఒంగోలు జాతి పశువులు సుమారు 1100 కేజీల బరువుతో బలిష్టంగా ఉంటాయి. ఇవి ఎలాంటి వాతావారణాన్నైనా తట్టుకుంటాయి.. అంత తొందరగా అనారోగ్యానికి గురికావని, చురుగ్గా ఉంటాయని చెబుతున్నారు.అయితే... ఒకప్పుడు బ్రెజిల్ దేశానికి ఎక్కువగా ఎద్దులను ఎగుమతి చేసిన "కరువది"లోనే ఇప్పుడు ఆ ఎద్దులు ఎక్కువగా లేవని ఆ ఊరికి చెందిన రైతులు వాపోతుండటం గమనార్హం. దీంతో... ఒంగోలు జాతి గిత్తల కోరుతున్నారు.

# వర్మను జనసైన్యం రెచ్చగొడుతోందా ?



**పిఠాపురం :**పిఠాపురం వర్మ అంటే ఆయనే. అంతకు ముందు ఆయన టీడీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ గా అంతా వ్యవహరించేవారు. కానీ ఎప్పుడైతే పవన్ పిఠాపురంలో పోటీకి దిగాలనుకున్నారో ఆ మీదట పిఠా పురంలో వర్మ అనుచరులు రచ్చ చేశారో ఇక అక్కడ నుంచి ఆయన పేరు పిఠాపురం వర్మ గా మారుమోగుతోంది.పవన్ ని ఎన్నికల్లో గెలిపించి తాను పిఠా పురానికి అనధికార ఎమ్మెల్యేగా ఉండవచ్చు అని భావించారో ఏమో కానీ వర్మ 2024 ఎన్నికల్లో జనసేనాని విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా భావించి భుజాలకు ఎత్తుకున్నారు. పవన్ ఇమేజ్, కూటమి బలం, వర్మ పలుకుబడి అన్నీ కలసి ఏకంగా డెబ్బై వేల మెజారిటీ పవన్ కి దక్కింది. ఇది నిజంగా గ్రేట్ అనే చెప్పాలి. పిఠాపురం చరిత్రను పవన్ అలా తిరగరాశారు.మరి దానిని తన వరకూ కారణం అయిన వర్మకు దక్కిందేంటి అంటే శూన్య హస్తమే అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే తొలి విడతలోనే ప్రాధాన్యతను ఇచ్చి ఎమ్మెల్సీ పదవి కట్టబెడతామని పెద్దలు హామీ ఇచ్చారు. దానిని వర్మ కూడా నమ్మారు.తీరా ఏడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయినా అందులో జనసేనకు రెండు బీజేపీకి ఒకటి వెళ్ళాయి కానీ వర్మకు మాత్రం ఒక్క సీటూ ఇవ్వలేదు. దాంతో వర్మ చాలా బాధలో ఉన్నారు. పదవి లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తామని చెప్పడం రాజకీయంగా పడికట్టు పదంగా ఉండొ చ్చేమో కానీ నిజంగా చూస్తే కనుక ఎమ్మెల్సీ పదవి దక్కక పోవడం వర్మకు నిద్రలేని రాత్రులనే తెప్పిస్తోందని అంటు న్నారు.ఈ నేపథ్యం నుంచి చూసినపుడు అసలే బాధలో ఉన్న వర్మకు మరింత రెచ్చగొట్టేలా జనసైనికులు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఎమ్మెల్సీగా నెగ్గిన నాగబాబుకు ఘన స్వాగ తం, ఆయనకు ఘన సన్మానం అంటూ పిఠాపురం నిండా వెలసిన ఫ్లెక్సీలు జనసైనికుల ఉత్సాహంగా ఉన్నా వర్మ అండ్ కోకు మాత్రం అవి పుండు మీద కారం చల్లినట్లుగానే ఉన్నాయని అంటున్నారు.వర్మకు హామీ మేరకు ఎమ్మెల్సీ దక్కలేదు, పొత్తులో భాగంగా ఎమ్మెల్యే కావాల్సిన చాన్స్ పోయింది. అలా పవన్ ఎమ్మెల్యేగా నెగ్గి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. నాగబాబు ఎమ్మెల్సీ అయి రేపో మాపో మంత్రి కాబోతున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురం అంతా జనసేన హవా కనిపిస్తోంది. జనసేన అడ్డా పిఠాపురం అని నాదెండ్ల మనోహర్ ప్రకటించేశాక వర్మకు రాజకీయ భవిష్యత్తు దర్శనం ఈపాటికి కలిగే ఉండాలని అంటున్నారు.అయినా వేచి చూసే ధోరణిలో ఉన్న వర్మ అండ్ కోకు ఇపుడు జనసైనికులు అతి ఉత్సాహం పొలిటికల్ ర్యాంగింగ్ నే తలపిస్తోంది అని అంటు న్నారు. దీంతో తట్టుకోలేకపోతోందట వర్మ అనుచర వర్గం. తనకు పదవి రాలేదు అన్న బాధ కంటే జనసైన్యం చేసే ర్యాగి ంగే ఎక్కువగా బాధపెడుతోందిట.ఇంకో వైపు చూస్తే పిఠా పురంలో టీడీపీ హవా ఎక్కడా కనిపించడం లేదు. వారికి పనులు సాగడంలేదు. ఎటు చూసినా జనసేనదే పెత్తనం అయిపోయింది. దాంతో వర్మ అనుచరులు అభిమానులు ఇదేమి రాజకీయమో అని కలవరం చెందుతున్నారుట.

# హైడ్రా ఉద్దేశం ఏంటీ? దీని వల్ల ప్రయోజనం ఎంత?

**హైదరాబాద్ :** ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజావాణి వ్యవస్థ పనిచేస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ వ్యవస్థ ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అయితే, ఈ వ్యవస్థ సమర్థంగా పని చేయాలంటే సంబంధిత అధికారులు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని హైడ్రా సంస్థ ప్రతినిధి రంగనాథ్ తెలిపారు. హైడ్రా సంస్థ ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చి, ప్రజావాణి ద్వారా లభిస్తున్న ఫిర్యాదులను సమీక్షిస్తూ, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోంది. హైడ్రా రంగనాథ్ తాజాగా హైడ్రా గురించి కీలక విషయాలు బయటపెట్టారు. హైడ్రాలో ప్రజావాణి పాత్ర ఎంత.? హైడ్రా ఆశయం ఏంటి? ఏం చేస్తామో చెప్పారు. రంగనాథ్ మాట్లాడుతూ "ప్రభుత్వానికి గుర్తింపు రావాలంటే అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయాలి. ప్రజల సమస్యలు విన్నా, పరిష్కారం లేకుంటే ప్రజాస్వామ్యం తన విలువ కోల్పోతుంది" అని వ్యాఖ్యానించారు.

బుధవారం జరిగిన ప్రజెంటేషన్‌లో, హైడ్రా అధికారుల పనితీరుపై కమిషనర్ రంగనాథ్ సమగ్ర వివరాలు అందించారు. ప్రజలకు అన్ని విధాలుగా సహాయంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు తావులేదని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులలో దాదాపు 10,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్న కమిషనర్, వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత చెరువులు, శిఖం భూముల్లో ఆక్రమణలు తగ్గాయని వెల్లడించారు.సిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు హైడ్రా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించి, బాధితులు అక్కడే తమ ఫిర్యాదులు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేయనున్నట్టు రంగనాథ్ వెల్లడించారు.హైడ్రాకు రోజురోజుకు భారీగా ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్



రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఆఫీసుకు నేరుగా వచ్చి ఫిర్యాదు చేసే వారి సంఖ్య పెరుగుతుండగా, ఆన్‌లైన్‌లో కూడా అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అందుకు తగిన విధంగా వాటిని పరిష్కరించేందుకు హైడ్రా అధికారులు వేగంగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు తెలియజేయవచ్చు. అనేక సమస్యలు ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతున్నప్పటికీ, కొన్ని సమస్యలు నిర్లక్ష్యంగా మిగిలిపోతున్నాయని హైడ్రా సంస్థ తెలిపింది. హైడ్రా సంస్థ లక్ష్యం ప్రభుత్వ భూములను కాపాడడం.. ప్రజలకు తగిన సాయం అందించడమని రంగనాథ్ స్పష్టం చేశారు. "మేము ప్రజా సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచిస్తాం. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా పనిచేసేలా చేయడమే మా ఆశయం" అని అన్నారు. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను అధికారులు సమర్థంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోరారు. అధికారులు తమ పనిని నిబద్ధతతో చేస్తేనే, ప్రజలకు న్యాయం జరుగుతుందని, అప్పుడు ప్రభుత్వానికి నిజమైన గుర్తింపు వస్తుందని హైడ్రా రంగనాథ్ తెలిపారు.'ప్రజావాణి' కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు స్పందిస్తూ, హైదరాబాదు విపత్తు ప్రతిస్పందన మరియు ఆస్తి సంరక్షణ సంస్థ కమిషనర్ ఏవి రంగనాథ్, వివిధ ప్రాంతాల్లో ఫీల్డ్ తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు , జలమార్గాల అడ్డంకుల సమస్యలను పరిశీలించేందుకు ఆయన ఈ పరిశీలనలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఫీల్డ్ తనిఖీలు నిర్వహించారు.అల్వాల్ మండలం – తిరుమలగిరి గ్రామం:తిరుమలగిరి గ్రామంలోని లోతుకుంట ప్రాంతంలో ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలపై కమిషనర్ రంగనాథ్ తనిఖీ నిర్వహించారు. ఈ భూమి జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదేనని ఉన్నప్పటికీ, కొంత మంది వ్యక్తులు దానిపై హక్కు కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది 100 ఎకరాలకు పైగా విస్తరించి ఉండగా, భూవివాదం పరిష్కారం అయ్యే వరకు ఇక్కడ ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయొద్దని అధికారులకు ఆదేశించారు.గండిమైసమ్మ మండలం – దుండిగల్ గ్రామం:దుండిగల్ గ్రామంలో ఉన్న లింగం చెరువు కాలువ పరిసరాలను కమిషనర్ పరిశీలించారు. బుబ్బుఖాన్ చెరువు అధిక నీటిని విడుదల చేసే వీర్ , స్లూయిస్ మార్గంలో అక్రమ నిర్మాణాలు కట్టడంతో కాలువ ప్రవాహం నిరోధించబడిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాల్లో వరదలు సంభవిస్తున్నాయని నివేదించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరముందని, ప్రజలు – రియల్ ఎస్టేట్ సంస్థలు కలిసి సమిష్టిగా పరిష్కారం కనుగొనాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు.హాఫీజ్‌పేట ప్రాంతం:హాఫీజ్‌పేట సమీపంలో తనిఖీ సందర్భంగా ప్రభుత్వం యొక్క భూమిపై అక్రమ ఆక్రమణలపై స్థానికుల ఆందోళనలకు కమిషనర్ రంగనాథ్ స్పందించారు. బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు పథకంలో లబ్దిదారులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి ఉన్నారా అనే విషయాన్ని అధికారులు పూర్తిగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు.ప్రజావాణి వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, ప్రజా ఆస్తులను రక్షించడమే చేశాయి.

# లీలావతి ఆస్పత్రిలో క్షుద్ర పూజలు... ఈడీ ఎంట్రీ ఎందుకంటే..?



**ముంబై :**ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రికి సంబంధించిన పలు షాకింగ్ విషయాలు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా.. ఆస్పత్రిలోని ట్రస్టీల కార్యాలయం కింద మానవ ఎముకలు, పుర్రెలు, వెంట్రుకలు, కలశాలు కనిపించాయని చెబుతున్నారు. దీంతో.. క్షుద్ర పూజల అంశం తెరపైకి వచ్చింది. ఇదే సమయంలో.. రూ.1500 కోట్లకు పైగా స్కామ్ జరిగిందని అంటున్నారు.అవును... ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రిని నిర్వహిస్తున్న లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్, మాజీ ట్రస్టీలు, సంబంధిత వ్యక్తులు రూ.1,500 కోట్లకు పైగా దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, బాంద్రా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు దాఖలు చేసినట్లు పీటీఐ నివేదించింది. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.ఇదే సమయంలో.. ఆస్పత్రి ఆవరణలో క్షుద్ర పూజలు నిర్వహించబడిందని కూడా ట్రస్ట్ ఆరోపిస్తోంది. ఆస్పత్రిలోని ఆర్థిక రికార్డుల ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పీటీఐ వార్తాసంస్థ నివేదిక ప్రకారం... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ మాజీ ట్రస్టీలపై పలు ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేసింది!ఈ సందర్భంగా స్పందించిన ఎల్.కే.ఎం.ఎం.టీ. పర్మనెంట్ రెసిడెంట్ ట్రస్టీ ప్రశాంత్ మెహతా... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు తాము ఫిర్యాదులు దాఖలు చేశామని.. అవి ఎఫ్.ఐ.ఆర్.లుగా మారాయని.. మాజీ ట్రస్టీలు, ఇతర సంబంధిత వ్యక్తులపై మూడు కంటే ఎక్కువ ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేయబడ్డాయని తెలిపారు.ఇదే సమయంలో.. తాము నిర్వహించిన ఆడిట్ లో అక్రమ ట్రస్టీల బృందం రూ.1,500 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా వెల్లడైందని.. ఈ డబ్బును మాజీ ట్రస్టీలు స్వాహా చేశారని.. వీరిలో ఎక్కువ మంది ఎన్నారైలు, దుబాయ్, బెల్జియం నివాసితులు ఉన్నారని మెహతా ఆరోపించారని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేయాలని మెహతా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ను అభ్యర్థించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. ఆస్పత్రి ప్రాంగణంలోని క్షుద్ర పూజలపైనా స్పందించిన ఆయన... అక్కడ వెంట్రుకలు, ఎముకలు, పుర్రెలతో ఏడు కంటే ఎక్కువ కలశాలు కనుగొన్నామని అన్నారు. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది!

# సికింద్రాబాద్‌లో 4 ప్రధానమైన రైళ్లకు స్టాప్స్ రద్దు.. చర్లపల్లికి మార్పు



**హైదరాబాద్ :**హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై రోజురోజుకు తీవ్ర ఒత్తిడి పెరిగిపోతోంది. దీంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యామ్నాయంగా మరో రైల్వే టెర్మినల్ ఉండాలని భావించి చర్లపల్లిని ఎంచుకున్నారు. 100 సంవత్సరాల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ నగరంలో మరో రైల్వేస్టేషన్ సరికొత్తగా రూపుదిద్దుకుంది. చర్లపల్లిలో మొత్తం తొమ్మిది ప్లాట్ ఫామ్స్ ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి కోసం రూ.450 కోట్లు ఖర్చుపెట్టారు. దీంతో చర్లపల్లి నాలుగో అతిపెద్ద రైల్వేస్టేషన్ గా రూపుదాల్చింది. ఈ క్రమంలోనే కొన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపడంతోపాటు మరికొన్నిరైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. తాజాగా మరో నాలుగు రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ తీసేసి చర్లపల్లికి మార్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను రూ.720 కోట్లతో విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దే పనులు జరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.విశాఖపట్నం–లింగంపల్లి, లింగపల్లి–విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కు శాశ్వతంగా బేగంపేట, సికింద్రాబాద్ స్టాప్స్ రద్దు చేశారు. ఈ రైలు లింగంపల్లి నుంచి సనత్ నగర్, అమ్ముగూడ మీదుగా చర్లపల్లికి చేరుకుంటుంది. సికింద్రాబాద్ లో ఉదయం ఏడుగంటలకు బయలుదేరే ఈ రైలు ఎక్కాలంటే వచ్చే నెల 25వ తేదీ నుంచి చర్లపల్లి వెళ్లాల్సిందే. ఏప్రిల్ 25వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.తిరుపతి – ఆదిలాబాద్, ఆదిలాబాద్ – తిరుపతి మధ్య నడుస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26 నుంచి చర్లపల్లి టెర్మినల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. చర్లపల్లి, బొల్లారం మీదుగా ఈ రైళ్లు నడుస్తాయి.కాకినాడ – లింగంపల్లి, లింగంపల్లి – కాకినాడ మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్లు ఏప్రిల్ 2 నుంచి జులై 1 వరకు చర్లపల్లి మీదుగా నడుస్తాయి.కాజీపేట నుంచి నడిచే హడప్సర్, హడప్సర్ నుంచి కాజీపేట మధ్య నడిచే ఎక్స్ ప్రెస్ రైలును కూడా సికింద్రాబాద్ వచ్చే పనిలేకుండా చర్లపల్లి మీదుగా దారిమళ్లించారు.ఈ నాలుగు రైళ్లతోపాటు ఇప్పటికే చెన్నై సెంట్రల్ – హైదరాబాద్, హైదరాబాద్ –చెన్నై సెంట్రల్ మధ్య నడిచే రైలును, గోరఖ్ పూర్ –సికింద్రాబాద్, సికింద్రాబాద్ –గోరఖ్ పూర్ మధ్య నడిచే రైళ్ల ను కూడా శాశ్వతంగా చర్లపల్లికి మార్చారు. ఈ రైళ్లను అందుకోవడానికి వీలుగా ప్రయాణికులకు ఎంఎంటీఎస్ రైళ్లను అనుసంధానంగా నడుపుతున్నారు.

# వాతావరణంలో అనూహ్య మార్పులు బిగ్ అలర్ట్..!!

**నిర్మల్ జిల్లా :**వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికీ పలు ప్రాంతా ల్లో తెల్లవారు జామున మంచు కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొడుతోంది. సూరీడు నిప్పులు చెరుగుతున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. కోస్తాతో పాటుగా తెలంగాణలోని నిర్మల్ జిల్లా లింగా ర్‌లో అత్యధికంగా 40.7 డిగ్రీలు నమోదైంది. అత్యల్పంగా హైదరాబాద్‌లో 38.6 డిగ్రీలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, ఈ రోజు.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.ఆవర్తనం కారణంగాహిందూ మహాసముద్రంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని కారణంగా ఏపీలోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అనేక చోట్ల వేడి వాతావరణం నెలకొంది. కోస్తా జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.



నంద్యాలలో 40.2 డిగ్రీలు, అనంతపురం.. నందిగామలో 40.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, ఈ నెల 16వ తేదీ వరకు కోస్తాలో అనేక ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తాయని.. రాయసీమలో వేడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది.తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అప్పుడే 40 డిగ్రీలు దాటేశాయి. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో గురువారం 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాది ఇదే రోజు కేవలం రెండు జిల్లాల్లోనే 40 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలోని దాదాపు సగం జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి.నిర్మల్‌జిల్లా కడ్డం పెద్దూర్ మండలం లింగాపూర్‌లో గురువారం రాష్ట్రంలోనే అత్యధికంగా 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటిదాకా ఇదే అత్యధికం. ఇక, రాష్ట్రంలోనే అత్యల్పంగా హైదరాబాద్‌లో గురువారం 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేం ద్రం.. శుక్ర, శనివారాల్లో పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. మిగిలిన జిల్లాలకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో పగ టి ఉష్ణోగ్రతలు సగటున 38–41 డిగ్రీల మధ్య, రాత్రిపూట 19–23 డిగ్రీ ల మధ్య నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. దీంతో, వాతావరణంలో వస్తున్న మార్పులతో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రధానం గా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. ఇక, రెండు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత కారణంగా ఒంటి పూట బడులు ప్రారంభించారు.

# ఏపీలో ఫ్రీ గ్యాస్ సిలెండర్లు తీసుకునే వారికి అలర్ట్..! ఇలా చేయకపోతే కట్..!



ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఏడాదికి మూడు ఫ్రీ గ్యాస్ సిలెండర్లను ప్రభుత్వం ఇస్తోంది. గతేడాది ప్రారంభించిన ఈ పథకం అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకం దీపం 2 పథకం లబ్దిదారులకు ఏడాదికి మూడు సిలెండర్లు కొన్ని షరతులతో ఉచితంగా కేటాయిస్తున్నారు. అయితే ఈ పథకం లబ్దిదారులకు ప్రభుత్వం తాజాగా కీలక సూచన చేస్తోంది. దీన్ని పాటించకపోతే మాత్రం ఇందులో ఓ గ్యాస్ సిలెండర్ కట్ కావడం ఖాయం.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం–2 పథకం లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చేవి మూడు సిలెండర్లు అయినా వాటిని సకాలంలో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఇప్పటివరకు గ్యాస్ సిలిండర్ తీసుకోని వారు మార్చి చివరి కల్లా తొలి సిలిండర్‌ను బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. లేదంటే మూడు సిలిండర్లలో ఒకటి కోల్పోతారని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు గ్యాస్ బుక్ చేసుకోనివారికి ఇదే చివరి అవకాశమని తెలిపారు.ఏడాదికి ఇస్తున్న మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లలో భాగంగా ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్ లు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో తొలి సిలెండర్ బుకింగ్ కోసం ఇచ్చిన గడువు మార్చి నెలాఖరుతో ముగియనుంది. కాబట్టి ఈ పథకం లబ్దిదారులు ఇప్పటివరకూ సిలెండర్ బుక్ చేసుకోకపోతే మాత్రం వెంటనే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకూ రాష్ట్రంలో 97 లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నట్లు అధికారులు చెప్తున్నారు.

# మళ్లీ అపచారం తిరుమల శ్రీవారి ఆలయం పైనుంచి వెళ్లిన విమానాలు

**తిరుమల :**తిరుమల శ్రీవారి ఆలయానికి సమీపంగా గురువారం ఒక్క రోజులోనే ఎనిమిది విమానాలు ప్రయాణించినట్లు అధికారులు వెల్లడించారు. ఇవన్నీ ఉదయం 7.15 నుంచి 8 గంటల మధ్యలో వెళ్లినట్లు గుర్తించారు. ఆగమ శాస్త్రం ప్రకారం, శ్రీవారి ఆలయంపై ఎలాంటి విమాన రాకపోకలు జరగకూడదని నిబంధన ఉంది. కానీ, ఇటీవలి కాలంలో విమానాలు ఆలయ సమీపంగా వెళ్లిన ఘటనలు పెరిగిపోతున్నాయి.

ఈ విషయంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇప్పటికే కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఇదే సమస్యపై హోం మంత్రి అనిత స్పందించి, ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ఉపరితలంపై విమానాలు ప్రయాణించరాదని, దీనిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

- శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయంతిరుమలలో టోకెన్లు లేకుండా భక్తులు శ్రీవారి సర్వదర్శనం చేసుకునేందుకు 18 గంటల సమయం పడుతోంది. స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న ఒక్క రోజులోనే 51,148 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులలో 21,236 మంది తలనీలాలు సమర్పించారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం.. డ్రగ్స్ ఇచ్చి కామాంధులకు బేరం..



**వరంగల్:** వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది.హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్?లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది.అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్?కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు.నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్?గా తేలింది.
ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నవమి మహోత్సాల వేళ అనూహ్య పరిణామం

**భద్రాద్రి, మార్చి 14:** ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో శ్రీరామనవమి మహోత్సవాల ప్రారంభాలవేళ ఆలయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అంకురార్పణ కార్యక్రమాన్ని ఆరు గంటల పాటు అర్చక బృందం నిన్న (గురువారం) నిలిపివేసింది. ఓ భక్తుడు అభిమానంతో అందించిన నగదును రామాలయం ఉప ప్రధాన అర్చకులు శ్రీనివాసరామానుజం స్వీకరించారు అన్న కారణంతో అతడిపై ఆలయ ఈవో రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యల్లో భాగంగా ఆ అర్చకుడిని పర్ణశాల ఆలయానికి బదిలీ చేశారు. ఈ విషయంపై అర్చకులంతా కలిసి ఈవోను కలిసి శ్రీనివాసరామానుజాన్ని మళ్లీ భద్రాచలానికి రప్పించాలని కోరారు. అయితే ఈవో నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో తాము అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించలేమంటూ అర్చకులు నిరసన తెలిపారు. ఈ విషయంలో అర్చకులు, ఈవో మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంకురార్పణ ఆరు గంటల పాటు నిలిచిపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఉపప్రధాన అర్చకుడిని ఈవో పిలిపించడంతో నవమి వేడుకలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.
అయితే.. భద్రాచలం రామాలయం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయంలో అపచారం చోటు చేసుకుందని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈవో రమాదేవికి, వైదిక సిబ్బందికి ఉన్న విభేధాలు పెద్ద రగడకు దారి తీశాయి. భద్రాచలంలో ప్రతీ శ్రీరామనవమికి రాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రాముల వారి కళ్యాణం అంటేనే లోక కళ్యాణంగా భద్రాచలంలో ఎంతో ప్రత్యేకత ఉంటుంది. ఏప్రిల్ 6న జరుగనున్న సీతారాముల కళ్యాణానికి సంబంధించి నిన్న (మార్చి 12) అంకురార్పణ కార్యక్రమం జరగాల్సి ఉంది. అంకురార్పణ కార్యక్రమానికి సంబంధించి ఆలయ వైదిక సిబ్బంది శాస్త్ర ప్రకారం చూస్తే ఒక ఏడాది కాలంగా జరగాల్సి ఉత్సవాలన్నింటికీ సంబంధించి ఆచార్య, బ్రహ్మ, రుత్వికగా ఒక కమిటీని నియమిస్తారు. అంకురార్పణ కార్యక్రమంలో బ్రహ్మ స్థానంలో కూర్చోవాల్సిన అర్చకుడిని వేరే ఆలయానికి బదిలీ చేయడం, అర్చకుడిని అంకురార్పణ కార్యక్రమంలో



పాల్గొనకుండా ఈవో అడ్డుకోవడంతో అర్చకులంతా నిరసనకు దిగారు.బ్రహ్మస్థానంలో ఉన్న అర్చకుడు లేకుండా అపచారం చేయమని, రామాలయంలో ఇలాంటి సంఘటన జరగలేదని అర్చకులంతా కూడా మూడున్నర గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు.

## విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..



**హైదరాబాద్, మార్చి 14:** ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఈరోజు (శుక్రవారం) ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు.అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ.

# వివేకా కేసు సాక్షుల మరణాలు.. దస్తగిరి భద్రతే ఇప్పుడు అసలు టాస్క్

**ఆంధ్రప్రదేశ్ :**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ వివేకా హత్య కేసు ఆరు సంవత్సరాల తర్వాత కూడా ప్రధానాంశంగా నిలుస్తోంది. ముఖ్యంగా ఈ కేసుతో సంబంధం ఉన్న పలువురు వ్యక్తులు వరుసగా మిస్టీరియస్‌గా మరణించడం గందరగోళం రేపుతోంది. ఈ కేసుతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న వారు ఇప్పటివరకు మరణించిన వారిలో ఉన్నారు.కీలక సాక్షి కె. శ్రీనివాస రెడ్డి (02.09.2019) మరణించారు. గంగాధర్ రెడ్డి అనుమానాస్పద పరిస్థితుల్లో (09.06.2022) మరణించారు.భారతీ రెడ్డి (ఫిర్యాదు చేసిన వ్యక్తి) తండ్రి డాక్టర్ ఈ.సి. గంగిరెడ్డి అనుమానాస్పదంగా మరణించారు.ఫిర్యాదుల నమోదులో సహకరించినట్లు భావిస్తున్న జగన్ రెడ్డి తమ్ముడు వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా యువవయసులోనే అనుమానాస్పదంగా మరణించారు.గత వారంలోనే వివేకా ఇంటి వాచ్‌మన్ రంగన్న మరణించాడు.ఈ నేపథ్యంలో ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరికి భద్రతను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసు శాఖ నిర్ణయించాయి. వివేకా కేసులో గతంలో డ్రైవర్‌గా పని చేసిన దస్తగిరి, అరెస్టయ్యాక అప్రూవర్‌గా మారాడు. ప్రస్తుతం అతడికి 1o1 భద్రత మాత్రమే ఉండగా, తాజాగా చోటుచేసుకుంటున్న అనుమానాస్పద మరణాల దృష్ట్యా పోలీస్ శాఖ అతనికి 2o2 భద్రత కల్పించాలని



నిర్ణయించింది. దీంతో అతడికి వెంటనే పెంచిన భద్రత అమల్లోకి తెచ్చారు.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో వివేకానంద రెడ్డి అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆదిలో గుండెపోటు కారణంగా మరణించారని భావించినప్పటికీ, శరీరంపై గాయాలున్నట్లు గుర్తించడంతో హత్య అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో, ప్రధాన సాక్షులు మరియు సంబంధిత వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మరణించడం కేసును మరింత సంక్లిష్టం చేసింది. తాజాగా, వివేకానంద రెడ్డి నివాసంలో వాచ్‌మన్‌గా పనిచేసిన రంగన్న అనారోగ్యంతో మరణించారు. రంగన్న మరణంపై ఆయన కుమారుడు కాంతారావు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేసులో అప్రూవర్‌గా మారిన వివేకా కారు డ్రైవర్ దస్తగిరి తన ప్రాణాలకు ముప్పు ఉందని భావిస్తూ, భద్రత పెంపును కోరారు. దస్తగిరి విజ్ఞప్తిని పరిశీలించిన కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ప్రస్తుతం ఉన్న 1o1 సెక్యూరిటీని 2o2గా పెంచారు.కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వ్యక్తులు దస్తగిరిని సాక్షిగా పరిగణించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సీబీఐ, దస్తగిరికి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను ఫిబ్రవరి 27కు వాయిదా వేసింది. ఈ పరిణామాలు కేసు దర్యాప్తును మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ప్రధాన సాక్షుల మరణాలు, అప్రూవర్ భద్రతపై ఆందోళనలు, న్యాయపరమైన సవాళ్లు కేసు పరిణామాలను ప్రభావితం చేస్తున్నాయి.సాక్షుల మరణాలు, దస్తగిరి భద్రత పెంపు వంటి పరిణామాలు, వివేకానంద రెడ్డి మలుపుగా నిలిచాయి.

## కల్యాణ మహోత్సవంలో లోకేష్ దంపతులు...

**మంగళగిరి :**మంగళగిరి ప్రజలతో నారా లోకేష్ ఫ్యామిలీ మమేకమై, ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్న సంగతి తెలిసిందే! ఈ సమయంలో... మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన కల్యాణ మహోత్సవాల్లో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి పాల్గొన్నారు.అవును... మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణ మహోత్సవాల్లో నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రభుత్వం తరుపున లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం.. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి, అనుగ్రహం పొందారు.ఈ సందర్భంగా వేదపండితులు.. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకు ముందు.. స్వామివారి దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమయంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్ దంపతులకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోలను షేర్ చేస్తూ.. నారా బ్రాహ్మణి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా... మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిన్న రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చిందని.. మా దంపతులిద్దరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి అనుగ్రహం కోరామని.. వేదపండితులకు నమస్కరించి ఆశీర్వచనాలు అందుకున్నామని బ్రాహ్మణి వెల్లడించారు.



# హోలీ రంగులు చల్లొద్దన్నాడు... ఘోరానికి తెగబడ్డారు!

**రాజస్థాన్ : దౌసా జిల్లా :**హోలీ పండుగ వేళ ఓ ఘోరమైన విషయం తెరపైకి వచ్చింది. హోలీ రంగులు తనపై చల్లొద్దు అని వారించినందుకు ఓ వ్యక్తిపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ సమయంలో అతడిని తీవ్రంగా కొట్టి, గొంతు కోసి చంపేశారు. దీంతో... విషయం తెలుసుకున్న బాధితుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో.. రంగంలోకి దిగిన పోలీసులు ఆ ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు! అవును... రాజస్థాన్ లోని దౌసా జిల్లాలో హోలీకి ముందు ముగ్గురు వ్యక్తులు తనపై రంగులు పూసే ప్రయత్నం చేస్తుండగా.. హన్సరాజ్ (25) అనే వ్యక్తి నిరాకరించాడు. దీంతో... ఆగ్రహించిన ముగ్గురు వ్యక్తులు హన్సరాజ్ పై ఘోరంగా దాడి చేశారు.. అక్కడికీ వారి ఆగ్రహం, మూర?త్వం చల్లారలేదో ఏమో కానీ.. అనంతరం అతడి గొంతు కోసి చంపినట్లు పోలీసులు తెలిపారు.రాల్వాస్ గ్రామంలోని కలురాం,



బబ్లు, అశోక్ అనే ముగ్గురు వ్యక్తులు స్థానిక లైబ్రరీకి వెళ్లారు. అక్కడ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న హన్సరాజ్ పై రంగు పూసేందుకు ప్రయత్నించినప్పుడు అతడు అడ్డు చెప్పడంతో ఈ ఘటన జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్ దినేష్ అగర్వాల్ ఈ హత్య జరిగిన వివరాలు వెల్లడించారు.ఈ సమయంలో హన్సరాజ్ ని ముగురు వ్యక్తులు కాళ్లతో తన్నుతూ, బెల్టులతో కొట్టారని.. ఆ సమయంలో వారిలో ఒకరు గొంతు కోసి చంపారని తెలిపారు. ఈ సమయంలో ఆగ్రహంతో ఉన్న హన్సరాజ్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు.. అతడి మృతదేహంతో నిరసన తెలిపారు. గురువారం తెల్లవారుజామున 1 గంట వరకూ నేషనల్ హైవేని దిగ్బంధించారు.ఈ సందర్భంగా... హన్సరాజ్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో... వారికి పోలీసులు హామీ ఇచ్చి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది!

# నోరూరిస్తున్న గోల్డ్ కజ్జికాయలు... ధర కేజీ రూ.50వేలు మాత్రమే!



**ఉత్తరప్రదేశ్ :**కజ్జికాయల గురించి చాలా మందికి తెలిసిందే. ఆ స్వీట్లలో ఉండే రుచికి చాలా మంది ఫిదా అయిపోతుంటారు. ఇక ప్రస్తుతం దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్న వేళ ఈ స్వీట్లకు ఫుల్ డిమాండ్. అయితే... ఇప్పటివరకూ చాలా మందికి తెలిసిన కజ్జికాయలు వేరు.. ఇప్పుడు మనం చెప్పుకోబోయే కజ్జికాయలు వేరు. ఇవి బంగారంతో చేసినవి!అవును... హోలీ సంబరాల వేల రకరకాల స్వీట్లు మార్కెట్ లో దర్శనమిస్తుంటాయి. ఫ్రెష్ గా పాకం కారుతూ కనిపించే స్వీట్లు చూసి.. వాటి ప్రియులు లొట్టలేస్తుంటారు! ఈ సమయంలో తాజాగా ఉత్తరప్రదేశ్ లోని ఓ షాపులో స్పెషల్ కజ్జికాయలు దర్శనమిచ్చాయి. అయితే.. వాటి ధర మాత్రం షాకిస్తుంది! ఎందుకంటే... కేజీ కజ్జికాయలు రూ.50 వేలు!హోలీ సంబరాలు అంబరాన్నంటుతోన్న వేళ.. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని గోండాలో ఓ స్వీట్ షాపు వ్యాపారి బంగారు కజ్జికాయలు తయారు చేసి అమ్మకానికి పెట్టారు. వీటిని 24 క్యారెట్ పుత్తడితో చేసినట్లు తెలిపారు. వీటి ధర కేజీ రూ.50 వేలు అని.. ఒక్క స్వీటు చాలు అనుకుంటే రూ.1300 అని బోర్డు పెట్టాడు.ఈ స్పెషల్ కజ్జికాయలపై 24 క్యారెట్ గోల్డ్ పూత పూసినట్లు స్వీట్ షాప్ యజమాని చెబుతున్నాడు. ఇదే సమయంలో వీటిలో ప్రత్యేకమైన డ్రైఫ్రూట్స్ ని నింపినట్లు చెబుతున్నారు. దీంతో... ప్రస్తుతం ఈ కజ్జికాయలకు సంబంధించిన ఫోటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.బరువులో రికార్డ్ సృష్టించిన కజ్జికాయ!: మరోపక్క.. లక్నో లోని మరో స్వీట్ షాపులోని కజ్జికాయ సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఇందులో భాగంగా... దేశంలోనే అతిపెద్ద కజ్జికాయను తయారు చేసింది. దీని బరువు అక్షరాలా ఆరు కేజీలు కాగా.. సుమారు 25 అంగుళాల పొడవు కలిగి ఉంది. ఇది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది.తాజాగా ఈ విషయాలపై వెల్లడించారు.

## మూడో రోజుకు చేరిన

# నిరవధిక దీక్షలు



**సత్తుపల్లి .**ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం తాసిల్దార్ ఆఫీస్ వద్ద కొనసాగుతున్న నిరవధిక దీక్షలు.సత్తుపల్లి మండల ఇంచార్జ్ గొల్లమందల ముత్తారావు అధ్యక్షతన నిరవధిక దీక్షలు మూడో రోజుకు చేరాయి,ఈ దీక్షను ఉద్దేశించి వారు మాట్లాడుతూ
లక్షల మంది సాక్షిగా రేవంత్ రెడ్డి మనస్సాక్షిగా నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాటను తప్పుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగ నియామకాల్లో ఆర్డినెన్స్ తెచ్చి అయినా సరే మాదిగ బిడ్డలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేస్తానని మాట ఇచ్చి, ఈరోజు ఆ మాటకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని, ఓ పక్క సమాజాన్ని నమ్మించే మాటలు చెబుతూనే ఇంకోపక్క స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారుఎప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాట తప్పితే మాదిగ జాతికి ఉప కులాలకి శత్రువుగా మిగులుతారని హెచ్చరించారు.ఈ దీక్షలో మండల ఉపాధ్యక్షులు దువ్వూరి.రమేష్, జిల్లా నాయకులు గోళ్లమూడి. శ్రీనివాసరావు, మండల సీనియర్ నాయకులు పరిగడుపు లక్ష్మణ్, గంధం రాఘవ, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, గద్దల దేవన్న, గంధం రాము,మహిళా అధ్యక్షురాలు తగరం మేరీ, వంగూరి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు



**తిరుమలగిరి:**మండలం తాటిపాముల గ్రామం లో ఘనంగా హెూలీ సంబరాల్లో చిన్నారులు అంగరంగ వైభవంగా కలర్లతో ఎంతో ఆనందంగా పాలుపంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అభిలాష్ చింటూ సన్నీ తదితరులు చిన్నారులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా హెూలీ సంబరాలు





**కుకునూరుపల్లి మండల్** :మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లల తో మొదలుకొని, యువకులు, రాజకీయ నాయకులు హెూలీ వేడుకలలో పాల్గొని ఒకరినొకరు రంగులు పూసుకొని సంబరాలు జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందపడతారు, అలాంటి హెూలీ పండుగగా రోజు చిన్న పెద్ద లేకుండా గ్రామాలలో రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు, చిన్నారులు మోదుగ పువ్వుతో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు, స్పీకర్ బాక్స్ దగ్గర వృత్యాలు చేసుకుంటూ హెూలీ పండుగను అందరూ ఆనందంగా సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో ఘనంగా హెూలీ పండగ సంబరాలు

### మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మేడ్చల్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. బోయిన్పల్లి లో మేడ్చల్ మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి తన నివాసం నందు ఘనంగా హెూలీ పండుగ సంబరాలు నిర్వహిం చారు. కార్యక్ర మంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి హెూలీ సంబరాలు జరుపుకు న్నారు. డప్పు కొడుతూ,చిన్నపిల్లలను ఉత్సాపరుస్తూ డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హెూలీ వేడుకల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు... తెలంగాణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని మల్లారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం జిల్లా:**ఖమ్మం/ రఘునాథ పాలెం,రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వం ్రావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూరైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు.రైతులకు ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు.ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





**శ్రీశైలం మార్చి 14 :**చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికా యలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరిం చుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అనగా (14.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ కాప్రా :**బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. దానిలో భాగంగా ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ధర్నా నిర్వహిం చారు.పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని అస త్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీశడ్డిని ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మహిపాల్ రెడ్డి నవీన్ గౌడ్,మహేష్ గౌడ్, బద్రుద్దిన్, బాబు యాదవ్ , మనెమ్మ,భాస్కర్, బాల కృష్ణ, నర్సింగ్ రావు, పిట్టల నరేష్ , మధు సుదన్ రెడ్డి, మోహన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న స్టేట్ ఫైనాన్షియల్ మెంబర్




**తిరుమలగిరి:**తేదీ 14 4 2025 శుక్రవారం తిరుమలగిరి మండలం మున్సిపాలిటీ పరిధిలో స్టేట్ ఫైనాన్షియల్ మెంబరు శ్రీ సంకేపల్లి సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ హెూలీ అంటే చిన్ననాటి నుండి అంగరంగ వైభవంగా కలర్లతో చిన్న పిల్లలు పెద్దలు ఎంతో సంతోషంగా ఆడుతుంటారు ప్రతి సంవత్సరం ఇలానే ఆడుకోవాలని అన్నారు హెూలీ సంబరాల్లో గ్రామీణ వైద్యులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ అధ్యక్షులు బాష్పాల మహేందర్ కోశాధికారి చిలుక శ్రీను కార్యదర్శి జాటోతు రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవాధ్యక్షులు జలగం రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మన తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గం మరియు కుటుంబ సభ్యుల సమావేశం



. **తిరుపతి జిల్లా :**మన తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు మరియు పాత్రికేయ మిత్రులు ప్రతి ఒక్కరు ఈ నెల 17న అనగా సోమవారం, ఉదయం 9 గంటలకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ వేదికగా చేసి సమావేశం ఏర్పాటు చేయాలని వ్యవస్థాపకుడు తపసి మురళి రెడ్డి, అధ్యక్షులు శేషు యాదవ్, ప్రధాన కార్యదర్శి పద్మనాభం నాయుడు ఆదేశాల మేరకు నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరుతున్నాను.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సిపిఎం పోరు యాత్ర

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరు యాత్ర**
**ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు**
**సిపిఎం అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే చేశారు**



**హుజూర్ నగర్:**గరిడేపల్లి సిపిఎం పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ కలమ్మ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వీటి పరిష్కారం కోసం నేటి నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం పేరుతో పోయి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయనున్నట్టు మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు .
ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు కళ్యాణ్‌లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి పేదవాడికి ఆత్మ భరోసా పేరుతో

# నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా హెూలీ సంబరాలు

**హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి హెూలీ సంబరాలలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి**





**నేరేడు చర్ల:**అనంతరం హెూలీ పండుగ రంగురంగుల కొత్త ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నింపాలని, స్వీట్స్ పంపిణి చేసారు.ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హెూలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకుంటున్న అని అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను సమున్నతంగా నిలబెడుతున్న పండుగ హెూలీ అన్నారు. ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిదంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి బిజెపి నాయకులు, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,పాలకీడు అధ్యక్షులు నర్రి. నాయక్, తాళ్ల. నరేందర్ రెడ్డి, మెట్టు. శ్రీనివాస్ రెడ్డి, జూలూరి. అశోక్, కాంపెల్లి. నారాయణ రెడ్డి, ఉరిమల్ల. రామూర్తి,ఏమిరెడ్డి. శంకర్ రెడ్డి, కాలం.నాగయ్య,అంబటి. నాగయ్య, కదారి. ఎల్లయ్య, దేవిరెడ్డి. నాగిరెడ్డి, కొణతం.కిరణ్ రెడ్డి, కాల్వ. సైదులు, కొణతం. జ్యోతి, కాలం. శైలజ, ఏమిరెడ్డి. శోభ పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# రాక్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 5 లో హెూలీ సంబరాలు



**నల్లగొండ:**రాక్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 5 నల్గొండ 14/03/2025 కాలనీ వాసులందరి కలిపి హెూలీ పండుగ వేడుక ఈరోజు రాఖీల్స్ కాలనీ నల్గొండ లోని కాలనీవాసు లు అందరూ కలిసి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుటుంబ సభ్యులు అందరూ, పిల్లలు, మహిళలు కుటుంబ సభ్యులందరూ కలిసి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని నాగబాబు తెలిపారు. మాజీ ఎంపీపీ రజిత, వెంకట్ రెడ్డి, దుర్గాప్రసాద్, రమేష్, గణేష్, శ్రవణ్, ప్రసాద్, శ్రీరాములు, శంకర్ గౌడ్, యాదగిరి, శ్రీనివాస్ , తదితరులు కాలనీవాసులు ఈ హెూలీ వేడుకలో పాల్గొన్నారు.

# పండుగ పూట విషాదం

**అనుమానాస్పదంగా యువకుడు మృతి**



**మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 14:** ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చేగుంట పట్టణ కేంద్రంలో జరిగింది, చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన పుల్ల బోయిన శేఖర్ (26) గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు, శుక్రవారం ఉదయం వడ్డియారం రైల్వే అండర్ బ్రిడ్జి కింద మృతదేహం కనిపించింది, ఇది గమనించిన స్థానికులు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు, సంఘ టనస్థానికి చేరుకున్న చేగుంట పోలీసు లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్ డిమాండ్**



**హుజూర్ నగర్:**జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరో సా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన.హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.హుజూర్నగర్‌లో శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాసపురం గ్రామంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటకి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం వ్యవసాయ కూలీల పని దగ్గర కు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదు మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే ఆలోచించి పేద ప్రజల సమస్యలు ప్రభుత్వమే తీర్చాలని అన్నారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు,పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని అన్నారు. వికలాంగులకు సపరేట్ జాబ్ కార్డు ఇవ్వాలి వారికి తగ్గ పని కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని హుస్సేన్ డిమాండ్ చేశారు వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పని చేస్తున్నారని వారందరికీ 200 రోజులు పని దినాలు కల్పించాలి కనీస కూలి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని,ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక మండ ల అధ్యక్షుడు తంగేళ్ల గోపరాజు ప్రజాసంఘాల నాయకులు మాదూరి. నరసింహ చారి కట్ట .కృష్ణ రావు బిందు .వెంకటేశ్వర్లు వ్యవసాయ కూలీలు ఎస్. రాకేష్ బి. కనకయ్య.వీరబాబు.నరేష్ .లచ్చయ్య.సైదులు. పుష్ప.సూరమ్మ.సైదమ్మ.మోదాల్.రావనసమ్మ

# మహా కుంభాబిషేక మహెూత్సవం





**తిరుపతి జిల్లా:**రాష్ట్ర మాజీ మంత్రి ఆర్.కె.రోజా మాజీ మంత్రివర్యులు ఆర్.కె.రోజా నగరి పట్టణం పుదుపేట ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ అగర వినాయగర్ స్వామివారి 12వ సంవత్సరం మహా కుంభాబిషేక ఆలయ పునరుద్ధరణ, జీర్ణోద్ధారణ రజిత అష్టబంధన మహెూత్సవం సందర్భంగా నాల్గవ రోజు శుక్రవారం ఆలయంలో జరిగిన విశేష పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఆలయంలో శుక్రవారం అనుష్ఠానంలు, క్షీరతర్పణలు మరియు చతుర్విధ హెూమం కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంత్రి ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికి, స్వామివారి దర్శనానంతరం ప్రసాదాలతో ఆలయ వేద పండితులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్, జిల్లా వైస్ ప్రెసిడెంట్, చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి పార్టీ సెక్రటరీలు, నియోజకవర్గ అనుబంధ విభాగ ప్రెసిడెంట్లు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే సస్పెండ్ చేస్తారా

**నూనె కుమార్ యాదవ్**



**కొండపాక మండల్ :**గవర్నర్ ప్రసంగంపై అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో నిలదీస్తుంటే అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తారా అంటూ కొండపాక మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడానికి నిరశిస్తూ శుక్రవారం నూనె కుమార్ ఆధ్వర్యంలో దుద్దెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా ఆయనను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం చాలా సిగ్గుచేటని అన్నారు, జగదీశ్వర్ రెడ్డి ఏం తప్పు చేశారని, ఎందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఒకవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నీళ్లు లేక పంటలు ఎండిపోతా ఉంటే రైతులు 1000 కనులతో సాగునీరు కోసం ఎదురు చూస్తా ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం కనికరం లేకుండా చుక్క నీరును కూడా రైతులకు అందించకపోవడం చాలా బాధాకరమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించాల్సిన అభివృద్ధి క్షేమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు.

ఈ కార్య క్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షుడు పాతకోటి లింగం, గౌడ్ సంఘం జిల్లా నాయకులు సాదు పల్లి కనకసేన గౌడ్, యువజన విభాగమ అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టి సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి మగ్గం, తోపాటు పాల్గొన్నారు.

# స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు**



**మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 14:** నిండు అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానిస్తూ మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని ఏథిక్స్ కమిటీ ద్వారా వెంటనే రద్దు చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. శాసనసభ స్పీకర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఉద్దేశ్యపూర్వకంగానే జగదీశ్వర్ రెడ్డి తన స్థాయిని మర్చిపోయి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దళితుడిని సీ ఏం చేస్తానని చేయలేదన్నారు. దళితులకు డబల్ బెడ్ రూమ్, దళిత బంధు, మూడు ఎకరాల భూమి అంటూ ఎన్నో ప్రలోభాలు పెట్టి రెండు సార్లు అధికారంలోకి వచ్చి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి దళిత ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను సస్పెండ్ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.దళితులను పథకాల పేరుతో నిండా ముంచిన బీ ఆర్ ఎస్ కు ప్రజలే 2023 ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళితుడిని అసెంబ్లీలో స్పీకర్ ను చేస్తే బీ ఆర్ ఎస్ కు మింగుడుపడటం లేదన్నారు.ఆరు గ్యారంటీల అమలుతో ప్రభుత్వం ప్రజల ఆదరణను పొందుతుంటే బీ ఆర్ ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవలే రూ. 6 వేల కోట్లతో పలు కార్పొరేషన్ల స్కీం లు ప్రకటించి ఎస్సీ, ఎస్టీ, బీ సీ నిరుద్యోగ యువతకు అండగా నిలవడం బీ ఆర్ ఎస్ కు నచ్చడం లేదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన స్పీకర్ పట్ల సభ గౌరవ మర్యాదలు కాపాడకుండా అనుచితంగా మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని బేషరత్ గా క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆయన శాసన సభ సభ్యత్వం రద్దు చేసేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మండల ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసం లో మిమ్మల్ని మీరు సంస్కరించుకొని ప్రపంచానికి రోల్ మోడల్ గా మారండి: బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్



**సత్తుపల్లి మార్చ్ 14:**ముస్లిం లకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం లో ప్రతి ఒక్కరూ తమను తాము సంస్కరించుకొని ప్రపంచానికి శాంతి సహనానికి ప్రతీకలుగా మారి ఈ లోకానికి రోల్ మోడల్ గా మారండి అని బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామే మసీదులో ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ముస్లింలు ఉపవాసాలు ఎంతో నిష్టగా అల్లాహ్ కు మాత్రమే భయపడి అబద్ధాలు ఆడకుండా, ఇతరులను పల్లెత్తు మాట అనకుండా, శాంతి యుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తద్వారా అల్లాహ్ మెప్పు పొందగలమని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వందలాదిమంది ముస్లిం లను ఉద్దేశించి అన్నారు.ఈ సందర్భంగా బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ ను జామే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా మరియు కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.మా పిలుపు మేరకు సత్తుపల్లి వచ్చి అమూల్యమైన సందేశం ఇచ్చినందుకు బ్రదర్ సిరాజుల్ రెహ్మాన్ కు సత్తుపల్లి పట్టణ ప్రజల తరుపున అభినందనలు తెలిపారు...

# ఐపీఎల్ కోసం హెయిర్ స్టైల్ మార్చిన కోహ్లి..

మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది. ఐపీఎల్ కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఆటగాళ్లంతా మునుపటి కంటే మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నారు. ఆర్‌సీబీ ఆటగాడు కోహ్లి ఆటతో పాటు వ్యక్తిగత లుక్‌పై కూడా దృష్టి సారించారు. అందుకే.. తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చారు. కొత్త హెయిర్ కట్ చేయించుకున్నారు. ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ హలిమ్ హకిమ్ కోహ్లికి హెయిర్ కట్ చేశారు. ఈ హెయిర్ కట్‌లో కోహ్లి చాలా హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను హలిమ్ హకిమ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు.ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారాయి. కోహ్లి కొత్త లుక్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. కింగ్ కోహ్లి అంటూ కామెంట్లు పెడుతున్నారు.వివాదంలో కోహ్లిఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ సందర్భంగా 14 ఏళ్ల బాలిక ప్రియాంశి చనిపోయింది. కుటుంబంతో కలిసి మ్యాచ్ చూస్తున్న బాలిక గుండె పోటుకు గురై ఇంట్లోనే కన్నుమూసింది. కోహ్లి అవుట్ కావడం వల్లే ప్రియాంశి చనిపోయిందని కొన్ని మీడియా సంస్థలు రాసుకొచ్చాయి. కోహ్లి అవుట్ అవ్వడం వల్ల మనస్తాపానికి గురైన బాలిక గుండెపోటుకు గురై చనిపోయిందని రాశాయి. ఈ న్యూస్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా



మారింది. ఈ నేపథ్యంలోనే మీడియాలో వస్తున్న వార్తలపై ప్రియాంశి తండ్రి అజయ్ స్పందించాడు. ‘ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తుండగా నా కూతురు ఆస్వాధిస్తూ ఆటను చూసింది. ఇండియా బ్యాటింగ్ చేయడం మొదలుపెట్టిన కొద్ది సేపటికే తను కుప్పకూలిపోయింది. అప్పుడు నేను ఇంట్లో లేను.విషయం తెలియగానే ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చాను. పాపను ఆస్పత్రికి తీసుకెళ్లాను.
అప్పటికే తను చనిపోయిందని డాక్టర్లు చెప్పారు. నా కుమార్తె గుండెపోటుకు గురై చనిపోయింది. అది విరాట్ కోహ్లి వల్ల మాత్రం కాదు. ఆయన వికెట్ పడటం వల్ల కాదు. నా కూతురు చనిపోయినపుడు కోహ్లి బ్యాటింగ్‌కు కూడా రాలేదు. నేను ఇంట్లో లేనపుడు ఈ సంఘటన జరిగింది. అదంతా యాధృచ్ఛికంగా జరిగింది’ అని స్పష్టం చేశాడు. ఇక, సోషల్ మీడియాలో మాత్రం నెటిజన్లు రెండుగా చీలి దీనిపై గొడవపడుతున్నారు. ప్రియాంశి మరణానికి కోహ్లి బాధ్యత వహించాలని కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. మరికొంతమంది మాత్రం దీన్ని ఖండిస్తున్నారు. సంబంధం లేని విషయంలోకి కోహ్లిని ఎందుకు లాగుతున్నారంటూ మండిపడుతున్నారు. ఈ గొడవలు ప్రియాంశి మరణంతో బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత బాధపెడుతున్నాయి.

# లక్ష్య సేన్ సంచలనం

**బర్మింగ్‌హామ్:** డిఫెండింగ్ చాంపియన్ జొనాథన్ క్రిస్టీకి షాకిచ్చిన భారత ఏస్ షట్లర్ లక్ష్య సేన్, గాయత్రి జోడీ ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లగా.. ఏడో సీడ్ సాత్విక్ సాయిరాజ్ జంట నిష్క్రమించింది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో లక్ష్యసేన్ 21-13, 21-10తో వరల్డ్ నెం:2 జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై



వరుస గేముల్లో సునాయాసంగా నెగ్గాడు. క్వార్టర్స్‌లో లి షి ఫెంగ్ (చైనా)తో సేన్ తలపడనున్నాడు. తొలి గేమ్ ఆరంభం నుంచే సేన్ ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాడు. 4-0తో ముందంజ వేసిన భారత షట్లర్ చివరి వరకు అదే జోరుతో గేమ్‌ను దక్కించుకొన్నాడు. ఇక, రెండో గేమ్ ఆరంభంలో నువ్వానేనా అన్నట్టుగా సాగినా.. ఒక్కసారిగా పుంజుకొన్న సేన్ పదునైన స్మాష్‌లతో మ్యాచ్‌ను ముగించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ 16-21, 13-21తో అకానె యమ గూచి (జపాన్) చేతిలో ఓడింది.డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చైనా జంట జి హౌ నన్-జంగ్ వి హన్‌తో మ్యాచ్‌లో 16-21, 2-2తో వెనుకంజలో ఉన్న సమయంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి ద్వయం వైదొలిగింది. చిరాగ్ షెట్టికి వెన్నునొప్పి తిరగబెట్టడంతో మధ్యలోనే భారత జంట రిటైరైంది. ట్రీసా జాలీ-గాయత్రి జోడీ 15-21, 21-18, 21-18తో కొరియాకు చెందిన కిమ్ హై జియాంగ్-కాంగ్ హి యంగ్‌పై గెలిచింది. మిక్స్‌డ్‌లో రోహన్ కపూర్-రుత్విక శివాని ద్వయం 10-21, 12-21తో చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జి-వి య జిన్ చేతిలో పరాజయం పాలైంది.

# హల్దిరామ్స్‌లో టెమాసెక్‌కు 10% వాటా

**న్యూఢిల్లీ:** దేశంలో అతిపెద్ద ప్యాక్డ్ స్నాక్ అండ్ స్వీట్స్ కంపెనీ, రెస్టారెంట్ల ఆపరేటర్ హల్దిరామ్ స్నాక్స్ ఫుడ్‌లో 10 శాతం వాటాను సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడి సంస్థ టెమాసెక్ కొనుగోలు చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి ఇరువర్గాల మధ్య విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం ఈ నెల 11న (మంగళవారం) కుదిరినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగం గా హల్దిరామ్ స్నాక్ ఫుడ్ మార్కెట్ విలువను 1,000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.85,000 కోట్లు)గా లెక్కగట్టినట్లు సమాచారం. అంటే, సంస్థలో 10 శాతం వాటా కోసం టెమాసెక్ 100 కోట్ల డాలర్లు (రూ.8,500 కోట్లు) చెల్లించనుంది. దేశీయ ప్యాక్డ్ ఫుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకిదే అతిపెద్ద వాటా కొనుగోలు ఒప్పందం. అంతేకాదు, హల్దిరామ్




ప్రమోటర్లైన అగర్వాల్ కుటుంబం ప్రస్తుతం సంస్థలో 100 శాతం వాటా కలిగి ఉంది. అగర్వాల్ కుటుంబం వాటా విక్రయించడం ఇదే తొలిసారి. వ్యాపార విస్తరణకు నిధులు సమీకరించేందుకు సంస్థలో వాటా విక్రయించాలని అగర్వాల్ ఫ్యామిలీ గత కొన్ని నెలలుగా బ్లాక్‌స్టోన్, ఆల్ఫావేవ్, బెయిన్ క్యాపిటల్ సహా పలు ఇన్వెస్టర్లతో సంప్రదింపులు సాగించింది. గతంలో మెజారిటీ వాటా విక్రయం కోసం ప్రయత్నించినప్పటికీ మైనారిటీ వాటా ఉపసంహరణతో సరిపెట్టుకుంది.మరో 5 శాతం వాటా విక్రయం!?అగర్వాల్ కుటుంబం కంపెనీలో మరో 5 శాతం వాటాను విక్రయించే యోచనలో ఉన్నదని, ఇందుకోసం ఇతర ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్‌తో పాటు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అంతేకాదు, నిధుల సమీకరణ కోసం హల్దిరామ్ వచ్చే ఏడాది ఐపీఓకు సైతం వచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.1937లో ప్రారంభం: హల్దిరామ్స్ 1937లో రాజస్థాన్‌లోని బికనేర్‌లో కేవలం మిఠాయిలు, చిరుతిళ్ల విక్రయ కొట్టుగా ప్రారంభమైంది. గంగ బిషన్ అగర్వాల్ దీన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి సంస్థగా అవతరించింది. హల్దిరామ్స్ ఉత్పత్తులను ప్రస్తుతం భారత్‌లోనే కాదు, 80కి పైగా దేశాల్లో విక్రయిస్తున్నారు. 2023-24లో కంపెనీ రూ.12,500 కోట్లకు పైగా ఆదాయం నమోదు చేసింది.

# ఢిల్లీ.. కాచుకో అదిరే ఆటతో ముంబై ఇండియన్స్ మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది

ముంబై: అదిరే ఆటతో ముంబై ఇండియన్స్ మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది. గురువారం గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన ఎలిమినేటర్‌లో విజృంభించిన హర్మన్ సేన 47 పరుగుల తేడాతో ఘనవిజయం అందుకుంది. దీంతో శనివారం జరిగే ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 4 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. నాట్ సివర్ బ్రంట్ (41 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77), హేలీ మాథ్యూస్ (50 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77), కెప్టెన్ హర్మన్ (12 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 36) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు.





గిబ్సన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 19.2 ఓవర్లలో 166 పరుగులకు కుప్పకూలింది. గిబ్సన్ (34), లిచ్‌ఫీల్డ్ (31), భారతి (30) మాత్రమే రాణించారు. ప్లేయర్ ఆఫ ద మ్యాచ్ మాథ్యూసకు మూడు, అమెలియాకు రెండు వికెట్లు దక్కాయి.నిలకడలేమితో..: భారీ ఛేదనలో గుజరాత్ పూర్తిగా తేలిపోయింది. ముంబై బౌలర్ల జోరుకు ఓపెనర్ బెత్ మూనీ (6), హర్లీన్ (8), కెప్టెన్ గార్డ్‌నర్ (8) తొలి ఆరు ఓవర్లలోనే పెవిలియన్‌కు చేరడం ప్రభావం చూపింది. అయితే మరో ఓపెనర్ గిబ్సన్‌తో పాటు మిడిలార్డర్‌లో భారతి ఫుల్మలి, లిచ్‌ఫీల్డ్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ సరైన సమయంలో వీరిని పెవిలియన్‌కు చేర్చడంలో ముంబై సఫలమైంది. 15వ ఓవర్‌లో సిమ్రన్ 4,4,6.. తర్వాతి ఓవర్‌లో ఫుల్మలి 4,4తో గుజరాత్ 8 బంతుల్లోనే 27 పరుగులు సాధించి కాస్త ఉత్కంఠ పెంచింది. కానీ ఫుల్మలిని మాథ్యూస్ అవుట్ చేయడంతో ఇక జెయింట్స్ కోలుకోలేదు.బాదుడే బాదుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగింది. ఆరంభంలో ఓపెనర్ మాథ్యూస-నాట్ సివర్ జోడీ.. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫినిషింగ్‌కు స్కోరు అవలీలగా 200 దాటేసింది. ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా ఈత్రయం క్రీజులో కదం తొక్కడంతో జెయింట్స్ బౌలర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దీనికితోడు ప్రత్యర్థి ఫీల్డింగ్ వైఫల్యం కూడా ముంబైకి జత కలిసింది. ఓపెనర్ యాస్తిక (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగింది. ఇక ఐదు పరుగుల దగ్గర జీవనదానం లభించిన మాథ్యూస్ 8వ ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో బ్యాట్‌కు పనిజెప్పింది. 36 బంతుల్లోనే తను ఫిఫ్టీ పూర్తి చేయగా, సివర్ రెండు వరుస సిక్సర్లతో 29 బంతుల్లోనే ఈ ఫీట్ అందుకుంది. అలాగే 57 పరుగుల వద్ద మాథ్యూస్ రెండో క్యాచ్‌ను కూడా వదిలేశారు. ఈ చాన్స్‌తో తను 16వ ఓవర్‌లో వరుసగా 6,6,4తో 19 రన్స్ రాబట్టింది. తర్వాతి ఓవర్‌లోనే మాథ్యూసను కశ్వీ అవుట్ చేయగా, అప్పటికే రెండో వికెట్‌కు 71 బంతుల్లోనే 133 పరుగుల భాగస్వామ్యం జత చేరడం విశేషం. మరో ఎండ్‌లో హర్మన్ వచ్చీ రాగానే విరుచుకుపడింది. తనూజ ఓవర్‌లో 6,4,4,6తో ఏకంగా 22 రన్స్ సాధించింది. సివర్ 19వ ఓవర్‌లో వెనుదిరగ్గా, ఆఖరి ఓవర్‌లో హర్మన్ మరో రెండు సిక్సర్లతో 15 రన్స్ అందించి రనౌటైంది.
ముంబై ఇండి యన్స్: 20 ఓవర్లలో 213/4. (సివర్ 77, హేలీ మాథ్యూస్ 77, హర్మన్‌ప్రీత్ 36బీ గిబ్సన్ 2/40) గుజరాత్ జెయింట్స్: 19.2 ఓవర్లలో 166 ఆలౌట్ (గిబ్సన్ 34, లిచ్‌ఫీల్డ్ 31, భారతి 30బీ మాథ్యూస్ 3/31, అమెలియా 2/28)

# సెన్సెక్స్ ఐదో రోజూ డౌన్

**ముంబై:** స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగాయి. రియల్టీ, ఐటీ, ఆటో రంగ షేర్లలో అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ మరో 200.85 పాయింట్లు కోల్పోయి 73,828.91 వద్దకు జారుకుంది. సూచీ నష్టపోవడం వరుసగా ఇది ఐదో రోజు. నిఫ్టీ విషయానికొస్తే, 73.30 పాయింట్లు క్షీణించి 22,397.20 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 8 రాణించగా.. 22 నష్టపోయాయి. జొమాటో షేరు 1.97 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1.95 శాతం వరకు తగ్గాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అర శాతానికి పైగా పెరిగాయు. ‘ఎల్‌జీ రూ.15,000 కోట్ల ఐపీఓకు సెబీ ఆమోదం: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీకి భారత అనుబంధ విభాగమైన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు సెబీ ఆమో దం తెలిపింది. ఐపీఓ ద్వారా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో 15 శాతం వాటాకు సమానమైన 10.18 కోట్ల షేర్లను మాతృసంస్థ విక్రయించనుంది. తద్వారా రూ.15,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది.యూపీఎసఐ పరిధి పెంపుసెబీ జిక్యాపిటల్ మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ.. షేర్ల ధరలను



ప్రభావితం చేయగలిగే అప్రకటిత సమాచారం (యూపీఎసఐ) పరిధిని మరింత విస్తరించింది. ఇందుకు సంబంధించి ఈ నెల 11న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. ఏదైనా ప్రతిపాదిత నిధుల సమీకరణ కార్యకలాపాలు, ఈఎసజీ రేటింగ్ మినహా ఇతర క్రెడిట్ రేటింగ్ సవరణ, యాజమాన్యం లేదా కంపెనీ నియంత్రణను ప్రభావితం చేసే ఒప్పందాలు, కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలో పరిష్కార ప్రణాళికకు ఆమోదం, వన్‌టైం బ్యాంక్ సెటిల్‌మెంట్, రుణాల పునర్వ్యవస్థీకరణ, బ్యాంక్‌లు లేదా ఆర్థిక సంస్థల నుంచి రుణాల సేకరణ సమాచారం కూడా యూపీఎసఐ పరిధిలోకి వస్తాయి. కాబట్టి, కంపెనీలు ఈ సమాచారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెంటనే వెల్లడించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు జూన్ 10 నుంచి అమలులోకి వస్తాయని సెబీ స్పష్టం చేసింది.నేడు మార్కెట్లకు సెలవు
హోలీ పండగ సందర్భంగా శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు సెలవు. సోమవారం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి.

# వావ్.. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ ఇతడా..




ఇంటర్నెట్ డెస్క్: త్వరలో ఐపీఎల్ మెగా వేలం జరుగనున్న నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టుకు సారథిగా ఛాంపియన్స్ ట్రోఫీ హీరో అక్షర్ పటేల్‌ను ఎంపి చేసింది. వచ్చే మెగా ఆక్షన్‌లో అతడిని రిటెయిన్ చేసుకునేందుకు సిద్ధమైంది 2019 నుంచి అక్షర్ పటేల్ డీసీ జట్టుతో కొనసాగుతున్నాడు. నాయకత్వంలో పెద్దగా అనుభవం లేకపోయినప్పటికీ జనవరిలో అతడిని వైస్ కెప్టెన్సీకి ఎంపిక చేసింది.గుజరాత్‌కు చెందిన అక్షర్మాడు ఫార్మాట్లలో 23 మ్యాచుల వరకూ ఆడాడు. ఇటీవల సయ్యర్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. గతేడాది ఓ మ్యాచ్‌లో డీసీకి సారథిగా వ్యవహరించాడవు. అయితే, డీసీ కచ్చితంగా గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. దీంతో, ప్లేఆఫ్స్‌ను చేరలేకపోయింది.నేటి నుంచి వైజాగ్ ఐపీఎల్ టిక్కెట్ల విక్రయంపంత్ నిష్క్రమణ తరువాత మరో సారథి కోసం డీసీ ప్రయత్నాలు ప్రారంభించింది. కేఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ పదవి ఇవ్వచ్చన్న అంచనాతో అతడికి డీసీ రూ.14 కోట్లకు సొంతం చేసుకున్నా చివరకు అక్షర్ పటేల్ వైపు మొగ్గు చూపింది. జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన అతడికే సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఆరు సీజన్లలో ఇప్పటివరకూ అక్షర్ పటేల్ 82 గేమ్స్ ఆడాడు. గతేడాది అతడు మొత్తం 235 రన్స్ స్కోర్ చేశాడు. సగటు స్కోరు 30 కాగా, 7.65 ఎకానమీ రేటుతో మొత్తం 11 వికెట్లు తీశాడు.భారత్.. ఒకేరోజు మూడు ఫార్మాట్లలో ఆడగలదుఇక తాజాగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా అక్షర్ కీలక పాత్ర పోషించాడు. 4.35 ఎకానమి రేటుతో ఐదు వికెట్లు కొల్లగొట్టిన అక్షర్ నెం.5లో బ్యాటింగ్‌కు దిగి కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ ఆరంభం నుంచీ బరిలో ఉన్నప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటివరకూ ఒక్కసారి కూడా ఐపీఎల్ ట్రోఫీ చేజిక్కించుకోలేదు. గత సీజన్‌లో 6వ స్థానంలో నిలిచింది. ఇక ఈ ఏడాది లక్షర్ పటేల్.. హెడ్ కోచ్ హేమంగ్ బదానీ, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ వేణుగోపాల్ రావు, అసిస్టెంట్ కోచ్ మ్యాథ్యూ మాట్‌తో కలిసి పనిచేయనున్నాడు.

# ఐపీఎల్ చరిత్రలో క్యాచ్‌ల రారాజులు వీరే.. టాప్-15 ఫీల్డర్ల జాబితా ఇదే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2008 నుంచి క్రికెట్ ప్రతిభకు వేదికగా మారింది. బ్యాటర్లు, బౌలర్లు మెరుపులు మెరిపిస్తుంటారు. కానీ మ్యాచ్ గమనాన్ని మార్చే ఫీల్డర్ల చురుకుదనం, వేగానికీ తక్కువేమీ కాదు.కొందరు అద్భుతమైన బౌండరీ వద్ద ఫీల్డింగ్‌తో, ఇంకొందరు మ్యాచ్‌ను మలుపు తిప్పే క్యాచ్‌లతో ఐపీఎల్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్-15 ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.ఫీల్డింగ్‌ను చాలామంది తక్కువ అంచనా వేస్తారు. కానీ ఐపీఎల్‌లో అది అత్యంత కీలకం. చాలా మంది ఆటగాళ్లు ఏళ్ల తరబడి అత్యుత్తమ ఫీల్డింగ్ ప్రమాణాలు నెలకొల్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) స్టార్ విరాట్ కోహ్లి 252 మ్యాచ్‌ల్లో 114 క్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నాడు. అతని వేగవంతమైన రిఫ్లెక్స్‌లు, మైదానంలో నిలకడ అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయి. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దిగ్గజం సురేష్ రైనా పటిష్టమైన చేతులతో 109 క్యాచ్‌లు పట్టి రెండో స్థానంలో నిలిచాడు. రైనా 2021లో క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.ముంబై ఇండియన్స్ (ఎంఐ) విధ్వంసకర ఆటగాడు కీరోన్ పొలార్డ్ బౌండరీ లైన్ దగ్గర మ్యాచ్ విన్నర్‌గా నిలిచేవాడు. 189 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 103 క్యాచ్‌లు అందుకున్నాడు. రవీంద్ర జడేజా కూడా సరిగ్గా అంతే క్యాచ్‌లు పట్టాడు. ఈ ఆల్‌రౌండర్




మెరుపు వేగంతో మ్యాచ్‌లను తనవైపు తిప్పుకోగలడు. ఇక రోహిత్ శర్మ నాయకుడిగానే కాకుండా, నమ్మదగిన స్లిప్ ఫీల్డర్‌గానూ పేరు తెచ్చుకున్నాడు. 257 మ్యాచ్‌ల్లో 101 క్యాచ్‌లు ఖాతాలో వేసుకున్నాడు.శిఖర్ ధావన్ బ్యాటింగ్‌తోనే కాదు, ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతున్నాడు. అతడు 99 క్యాచ్‌లు అందుకున్నాడు. ఏబీ డివిలియర్స్ ఐపీఎల్‌లో అత్యంత చురుకైన ఫీల్డర్లలో ఒకడు. ప్రతి ఇన్నింగ్స్‌కు 0.692 సగటుతో 90 క్యాచ్‌లు పట్టాడు. దూకుడు బ్యాటర్లుగా పేరున్న డేవిడ్ వార్నర్, మనీష్ పాండే ఫీల్డింగ్‌లోనూ తమ సత్తా చాటుతున్నారు. వార్నర్ 86 క్యాచ్‌లు, పాండే 83 క్యాచ్‌లు అందుకున్నారు. ఫాఫ్ డు ప్లెసిస్ ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తాడు. 145 మ్యాచ్‌ల్లో 81 క్యాచ్‌లు అందుకున్నాడు. తన అథ్లెటిసిజంతో అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఈ ఆటగాళ్లు ఐపీఎల్ ఫీల్డింగ్‌లో సరికొత్త బెంచ్‌మార్క్ సెట్ చేశారు. భారీ షాట్లు కొట్టినంత మాత్రాన సరిపోదు, క్యాచ్‌లు పట్టడం కూడా మ్యాచ్‌లో కీలక మలుపు తిప్పుతుందని నిరూపించారు. 2025 సీజన్ దగ్గరపడుతుండటంతో, ఈ రికార్డులను బ్రేక్ చేసేందుకు కొత్త ఆటగాళ్లు వస్తారేమో చూడాలి.

# రూ.90 వేలు మార్కు తాకిన పుత్తడి ధర.. రూ.లక్ష దాటిన వెండి



మార్కెట్ అంచనాలకు దగ్గట్టుగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపుతో బంగారం ధరలకు రెక వ్చొలొచ్చాయి. కొద్ది రోజులుగా నెమ్మదించిన పసిడి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం ధర తొలిసారిగా రూ.90 వేల మార్కును తాకాయి. కిలో వెండి ధర కూడా. రూ. లక్ష మార్కును చేరుకుంది. దీంతో, బంగారం ఈమారు లక్ష దాటుతుందా అన్న అంచనాలు ఊపందుకున్నాయి.ట్రంప్ మొదలెట్టిన వాణిజ్య యుద్ధంపై మార్కెట్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఈ సారి అమెరికాలో మాంద్యం తప్పదన్న అంచనా జనాలను సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారం వైపు మళ్లేలా చేస్తోంది. దీంతో, పుత్తడి ధరలకు రెక్కలొచ్చాయి. అంతర్జాతీయంగా కూడా పెరుగుతున్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్షమించండి.. తెలియక ప్రమోట్ చేశాను..



ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ హాట్ టాపిక్ గా మారింది. కొంత మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అమాయక యువకులను టార్గెట్ గా చేసుకుని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు అప్రమత్తమవుతున్నారు. తాజాగా శుక్రవారం నాడు నటి సురేఖ వాణి, ఆమె కూతురు సుప్రీత ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించారు.

వారందరికీ రంగు పడుద్ది.. హోలీ వేళ ఐపీఎస్ సజ్జనార్ మాస్ వార్నింగ్కొంత మంది తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేశారని.. అందులో తాను కూడా ఉన్నట్లు సుప్రీత ఇన్‌స్టా వీడియోలో తెలిపారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ను ప్రస్తుతం ఆపేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సుప్రీత రియలైజ్ అయ్యి సారీ చెప్పారు. ఎవరూ కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల చూసి ప్రభావితం కావద్దని.. ఈజీ మనీకి అలవాటు పడొద్దని సుప్రీత సూచించారు. తమ ఫోన్లలో బెట్టింగ్ యాప్స్ ఏమైనా ఉంటే వెంటనే డిలీట్ చేయాలని ఆమె కోరారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసే వారిని ఫాలో కావద్దని.. ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.నటి సురేఖ వాణి కూడా బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా ఇన్‌స్టా వేదికగా వీడియో చేశారు. ఎవరూ కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయవద్దని సూచించారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎన్నో కుటుంబాలు బలి అయిపోయాయని.. అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని సలహా ఇచ్చారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా అలాంటి యాప్స్ ను ప్రమోట్ చేయవద్దని సురేఖ వాణి కోరారు. ఈ వీడియోను సురేఖ వాణి ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కు ట్యాగ్ చేశారు.

# ప్రభాస్ రిలేషన్ షిప్ సీక్రెట్ రివీల్.. ఆమెతోనేనా ?



తెలుగు చిత్ర పరిశ్రమలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే ముందు గుర్తొచ్చే పేరు రెబల్ స్టార్ ప్రభాస్. ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఈ హీరో ఎప్పుడు పెళ్లి చేసుకుంటారా అని ఆయన ఫ్యామిలితో పాటు ఫ్యాన్స్ సైతం ఎంతగానో ఎదురు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రభాస్ స్టార్ హీరోయిన్ అనుష్కతో రిలేషన్ షిప్ లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. అయితే ఇంత వరకు ప్రభాస్ కానీ, అనుష్క కానీ ఎవరు స్పందించలేదు.కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రభాస్ ఓ అమ్మాయిని ముద్దు పెట్టుకుంటున్న ఫోటోలు హల్ చల్ చేస్తున్నాయి. సాధారణంగా పర్సనల్ లైఫ్ లో ఇంట్రోవర్ట్ లాగా ఉండే ప్రభాస్.. పలు కార్యక్రమాల్లో, ఇంటర్వ్యూ లలో సైతం ఎక్కువగా సిగ్గు పడుతూ అమ్మాయిలకు దూరంగా ఉంటూ ఉంటారు. ప్రభాస్ తన ఫ్రెండ్స్ ను, ఫ్యాన్స్ ను ఎలా చూసుకుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అలాంటిది ప్రభాస్ ముద్దు కోవడం ఏంటి ? ఇంతకీ ఎవరు ఆ అమ్మాయి అని నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు.

అయితే వైరల్ అవుతున్న ఫొటోలు ఇప్పటివి కాదని పాత ఫోటోలు అని అర్దం అవుతోంది. అది బాహుబలి సినిమా సమయంలో ఫోటో అని క్లారిటీ ఇస్తున్నారు. ఆ ఫోటోలో ఉన్న అమ్మాయి తమన్నా బెస్ట్ ఫ్రెండ్ , మేకప్ ఆర్టిస్ట్ బిల్లి మానిక్ అని చెబుతున్నారు. ప్రభాస్ తన ఫ్రెండ్స్ తో ఎలా క్లోజ్ గా ఉంటారో తెలిసిందే.. ఈ క్రమంలోనే ఆమెతో సరదాగా అలా ఫోటో దిగినట్టు తెలుస్తోంది. దాంతో ప్రభాస్ రిలేషన్ షిప్ న్యూస్ కి ఇప్పుడు చెక్ పడినట్లు అయ్యింది.మరోవైపు ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న ప్రభాస్.. నెక్స్ట్ సినిమాలు లైనప్ చూస్తే అందరూ ఆశ్చర్యపోవడం ఖాయం అనే చెప్పాలి. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ప్రెజెంట్ ఓ పక్క రాజాసాబ్ సినిమా రిలీజ్ కి రెడీ అవుతున్న నేపథ్యంలో.. బ్యాలెన్స్ షూట్ కూడా కంప్లీట్ చేయాలనే బిజీగా గడుపుతున్నారు. మరో పక్క తన డేట్స్ ని హను రాఘవపూడి డైరెక్షన్ లో చేస్తున్న ఫౌజీ సినిమాకి కూడా కేటాయిస్తున్నారు."5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడా"ఈ సినిమాలో మాళవిక మోహనన్ తో పాటు.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సంజయ్ దత్, మురళి శర్మ, అనుపమ్ ఖేర్ లు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిసన్నారు.

## మీరు వర్జినా అని అడిగిన నెటిజన్..మైండ్ బ్లోయింగ్ అన్సర్ ఇచ్చిన స్టార్ హీరోయిన్

సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా నేరుగా అభిమానులతో ముచ్చటిస్తోన్న సంగతి తెలిసిందే. తమ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సెలబ్రిటీలు సమాధానం ఇస్తుంటారు. అయితే ఇక్కడ కూడా వారికి వేధింపులు తప్పడం లేదు. తాజాగా ఓ హీరోయిన్ అభిమానులతో ముచ్చటించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకుంది. అయితే ఆ హీరోయిన్‌కు ఓ నెటిజన్ నుంచి ఊహించని ప్రశ్న ఎదురైంది. మీరు వర్జినా అని నేరుగా ఎహీరోయిన్‌ను ప్రశ్నించాడు. నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఏమాత్రం తడబడకుండా సమాధానం ఇచ్చింది సదరు బ్యూటీ. ఆ హీరోయిన్ ఇచ్చిన సమాధానంతో నెటిజన్ దెబ్బకు నోరు మూసేశాడు. నెటిజన్‌కు



షాకిచ్చిన హీరోయిన్ మరెవరో కాదు మాళవిక మోహనన్.మాళవిక మోహనన్ క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.తమిళ ఇండస్ట్రీలో మాళవిక మోహనన్ ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కుమార్తె. మాళవిక మోహనన్ 2013లో మలయాళ చిత్రం "పట్టం పోల్" ద్వారా సినీ ఎంట్రీ ఇచ్చింది.తమిళంతో పాటు, మలయాళం, తెలుగు ,హిందీ చిత్ర పరిశ్రమలలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఆ తర్వాత ఆమె "ది గ్రేట్ ఫాదర్", "పేట్ట", "మాస్టర్" వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది.5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడాఆమె తన నటనకు గాను అనేక అవార్డులను అందుకుంది.మాళవిక మోహనన్ తెలుగులో "హీరో" అనే చిత్రంలో నటించింది. ఆమె ప్రభాస్ హీరోగా నటిస్తున్న "రాజా డీలక్స్" సినిమాలో కూడా నటిస్తోంది.ఇక తన అందాలను ఆరబోస్తూ అభిమానులకు కిక్ ఇస్తుంది. మాళవిక మోహనన్ తన అందచందాలతో మాయ చేస్తుంది.వరుస సినిమా ఆఫర్స్‌లతో ఫుల్ జోరులో ఉన్న ఈ బ్యూటీ ఫొటో షూట్‌లో రచ్చ చేస్తుంది.మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విశేషాలతో పాటు, తాను నటిస్తోన్న సినిమా అప్డేట్స్ కూడా అందిస్తుంటుంది. తాజాగా ఈ భామ తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ నెటిజన్ ఆమెను ఎవరూ ఊహించని విధంగా ప్రశ్నించాడు.మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని క్వశ్చన్ చేశాడు. దానికి మాళవిక.. ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండంటూ ఆ నెటిజన్‌కు కౌంటరిచ్చింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ట్వీట్ వైరల్ అవుతోంది.

# జూనియర్ ఎన్టీఆర్‌తో పోటీకి వెళ్లొద్దని హెచ్చరించిన రజినీకాంత్



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా వార్ 2 చేస్తున్నారు. పాన్ ఇండియా సినిమా అనేకన్నా నేరుగా హిందీలో మల్టీస్టారర్ చేస్తున్నాడని చెప్పొచ్చు. హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్న ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకుడు. భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 14వ తేదీన విడుదల చేయాలని ముందే నిర్ణయించుకున్నారు. అయితే షూటింగ్ లో హృతిక్ కాళ్లకు గాయాలు కావడంతోపాటు కొన్ని సన్నివేశాల చిత్రీకరణ కూడా పూర్తికాకపోవడంతో ఆ తేదీన సినిమా రావడం అనుమాన మేనటున్నారు.వారితో మాట్లాడి మాత్రమే ముందుకు వెళ్లండిఇదే తేదీకి సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కగనరాజ్ దర్శకత్వంలో చేస్తున్న కూలీ సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన రెండు కీలక సన్నివేశాలతోపాటు ఓ పాట చిత్రీకరణ మాత్రమే మిగిలింది. మిగతా అంతా పూర్తయిపోయింది. రజినీకాంత్ జైలర్ 2 సినిమాకు ఏప్రిల్ నెల నుంచి కాల్షీట్లు ఇచ్చేశారు. అక్కినేని నాగార్జున ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ సినిమాను 14వ తేదీన విడుదల చేయాలనుకుంటుండగా నిర్మాతలను రజినీకాంత్ హెచ్చరించారు. జూనియర్ ఎన్టీఆర్ తో పోటీకి వెళ్లవద్దని చెప్పారు. అంతేకాదు.. అన్నీ చూసుకొని, వార్ 2 యూనిట్ తో మాట్లాడుకొని మాత్రమే విడుదల చేయాలని, ఆ తేదీకి వారు రాకపోతేనే సినిమాను విడుదల చేయమని సలహా ఇచ్చారు.అనుకున్న తేదీకి రావడం చాలా కష్టం

అయితే ముందుగా అనుకున్న ఆగస్టు 14వ తేదీకి వార్2 విడుదలయ్యే అవకాశాలు కనపడటంలేదు. హృతిక్ రోషన్ కాళ్లకు దెబ్బలు తగలడంతో షూటింగ్ వాయిదా వేశారు. దీంతో ఇతర నటీనటుల కాల్షీట్లు కూడా దెబ్బతింటాయి. దీంతో ఇదే తేదీకి కూలీ సినిమా రావడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతోపాటు పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన ఓజీ సినిమా కూడా ఈ తేదీకి రావడానికి ప్రయత్నాలు చేస్తోందికానీ షూటింగ్ ఇంకా 50 శాతం జరగాల్సి ఉంది. పవన్ కాల్షీట్లు ఇస్తేనే ఆ సినిమా 14వ తేదీన విడుదలవుతుంది. లేదంటే చివరగా కూలీ ఒక్కదానికే అవకాశం ఉంది.

# స్టార్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఇంట తీవ్ర విషాదం.



ప్రముఖ సీనియర్ నటుడు, చిత్ర నిర్మాత దేబ్ ముఖర్జీ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన వయస్సు 83 ఏళ్లు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఈరోజు ముఖర్జీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో బాలీవుడ్‌లో విషాదం నెలకొంది. దేబ్ ముఖర్జీ మృతి పట్ల బాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. ముఖర్జీ అంత్యక్రియలు ఈ రోజు సాయంత్రం ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో నిర్వహించనున్నారు.కుటుంబ నేపథ్యం..దేబ్ ముఖర్జీకి రెండు పెళ్లిళ్లు కాగా.. రెండో భార్య సంతానమే ప్రముఖ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ. ఇక హీరోయిన్లు కాజోల్, రాణి ముఖర్జీలు ఆయనకు మేన కోడళ్లు వరుస అవుతారు. 1960, 70 లలో దేబ్ ముఖర్జీ అనేక చిత్రాలలో నటించారు. ఏక్ బార్ మూస్కురా దో, జో జీతా వోహి సికందర్, లాల్ పత్తర్ వంటి చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చాయి. అధికార్, సికిందర్, అన్సూబాన్ గయే ఫూల్, దో ఆంఖేన్, అభినేత్రి, బాటన్ బాటన్ మే, కమినీ, గుడ్డునీ వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. బాలీవుడ్ సినిమా రంగానికి ఆయన చేసిన సేవలతో పాటు ముంబై సాంస్కృతిక రంగంలో కూడా దేబ్ ముఖర్జీ ముఖ్య పాత్ర పోషించారు.

# గ్లామర్ డోస్ పెంచిన మెగా కోడలు..ఎద అందాలతో రచ్చ



హీరోయిన్ లావణ్య త్రిపాఠి గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన పనిలేదు. 'అందాల రాక్షసి' సినిమాతో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా పరిచయమైంది. తన తొలి సినిమాతోనే అందర్నీ ఆకట్టుకుంది లావణ్య త్రిపాఠి. ప్రస్తుతం ఉన్న యంగ్ హీరోలందరితోనూ లావణ్య త్రిపాఠి నటించింది. అందానికి అందం, టాలెంట్‌కు రెండూ ఉన్నా అమ్మడకు మాత్రం సరైన సక్సెస్ రాలేదు. ఫ్లాప్‌లు మీద ఫ్లాప్‌లు వెంటాడాయి. దీంతో రేసులో బాగా వెనుక పడిపోయింది. ఇదే సమయంలో మెగా హీరో ప్రేమాయణం సాగించి వార్తల్లో నిలిచింది.మెగా హీరో వరుణ్ తేజ్‌ను లావణ్య త్రిపాఠి ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఇద్దరి కలిసి రెండు సినిమాల్లో నటించారు. "మిస్టర్", "అంతరిక్షం" సినిమాల్లో వీరిద్దరు జంటగా కనిపించారు. ఆ సమయంలో ఏర్పడిన పరిచియం ప్రేమగా మారింది. లావణ్య త్రిపాఠితో ప్రేమాయణం సాగించిన వరుణ్ తేజ్.. తమ ప్రేమను పెళ్లి వరకు తీసుకువెళ్లాడు. వీరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించడంతో. లావణ్య త్రిపాఠి మెగా ఇంటికి కోడలుగా వెళ్లింది.2023 నవంబర్ 1న వీరిద్దరు ఒకటయ్యారు.పెళ్లి తర్వాత వరుణ్ తన సినిమాలతో బిజీగా మారాడు.

# 5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడా



సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి, వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకరిని వివాహం చేసుకున్నా వారే.

మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు. అయితే వారికి ఏమాత్రం తీసిపోని హీరో సౌత్‌లో ఉన్నారనే విషయం మీకు తెలుసా. ఆయన మరెవరో కాదు లోక నాయకుడు కమల్ హాసన్. తమిళ, తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోగా వెలిగిన కమల్ హాసన్.. తన యవ్వనంలో చాలామందితో రిలేషన్ సాగించారనే రూమర్స్ ఉన్నాయి. 1970లోనే చాలామంది భామలతో కమల్ హాసన్ డేటింగ్ చేశారు.కమల్ కెరీర్ తొలినాళ్లలో మొదట నటి శ్రీవిద్యతో ప్రేమాయణం కొనసాగించారు. అతని కంటే రెండేళ్లు పెద్దదైన శ్రీవిద్యతో కమల్ హాసన్ చాలా సినిమాల్లో నటించారు.వీరి మధ్య రిలేషన్ చాలా సంవత్సరాలు సాగింది. కమల్ హాసన్ గారు మొదటి భార్య వాణీ గణపతి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861